



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు






సంపుటి : 9 సంచిక : 208 పేజీలు :8 | సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) | ప్రచురణ : కాకినాడ | శుక్రవారం 3 ఏప్రిల్ 2026 | వెల : 1/-రూ ॥

VOLUME :9 ISSUE :208 PAGES :8 | EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) | PUBLISHED : KAKINADA | FRI 3 APRIL 2026 | PRICE : 1/- RS

Simultaneously Published form Kakinada,Ongole,Visakhapatnam,Bapatla,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur


# ఇక అమరావతికి తిరుగులేదు..
# రాష్ట్రానికి కొత్త శకం మొదలైంది

- రాజ్యసభలోనూ ఆమోదం పొందిన అమరావతి బిల్లు
- అమరావతిని ఏకైక రాజధానిగా గుర్తించిన పార్లమెంట్
- ఇది చారిత్రక ఘట్టమని అభివర్ణించిన సీఎం చంద్రబాబు
- ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షాకు ప్రత్యేక కృతజ్ఞతలు
- రైతుల త్యాగాలకు దక్కిన గౌరవమని వ్యాఖ్య



**పెన్ పవర్ డెస్క్:**రాజ్యసభలో గురువారం అమరావతి బిల్లు ఆమోదం పొందడం ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఒక చారిత్రక, నిర్వచనాత్మక ఘట్టమని సీఎం చంద్రబాబు నాయు డు అభివర్ణించారు. అమరావతికి తిరుగులేదని, అది ఆంధ్రప్రదేశ్ హృదయమని, భవిష్యత్తులో దేశానికే గర్వకారణంగా నిలుస్తుందని ఆయన అన్నారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో ఒక పోస్ట్ చేశారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ (సవరణ) బిల్లు, 2026 పార్లమెంట్ ఉభయ సభల్లో ఏకగ్రీవంగా ఆమోదం పొందడం ద్వారా ప్రజల సమష్టి ఆకాంక్షలకు జాతీయ స్థాయిలో బలమైన గొంతుక లభించిందని చంద్రబాబు పేర్కొన్నారు. "రాష్ట్ర విభజన తర్వాత రాజధాని లేకుండా ఆంధ్రప్రదేశ్ అనేక సవాళ్లు, అనిశ్చితులను ఎదుర్కొంది. ఈ క్లిష్ట సమయంలో అమరావతి రైతులు చేసిన అసమానమైన త్యాగం, చూపిన విశ్వాసం, కనబరిచిన ధైర్యమే ఈ కలను సజీవంగా నిలిపాయి. ఈ చారిత్రక విజయం వారికే అంకితం," అని ఆయన అన్నారు. ఈ నిర్ణయంతో రాష్ట్రానికి దీర్ఘకాలంగా ఎదురుచూస్తున్న స్థిరత్వం లభించిందని, ప్రతి పౌరుడికి సాధికారత, ఆత్మవిశ్వాసం, ప్రగతితో కూడిన కొత్త శకానికి నాంది పలికిందని తెలిపారు. "అమరావతి రాజధాని హోదా ఇప్పుడు ఎలాంటి సందేహాలకు, చర్చలకు, మార్పులకు తావులేకుండా పటిష్టంగా స్థిరపడింది" అని ఆయన స్పష్టం చేశారు.

రాష్ట్ర ఆకాంక్షలకు అండగా నిలిచిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి చంద్రబాబు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. 2015 అక్టోబర్ 22న అమరావతికి శంకుస్థాపన చేసిన నాటి నుంచి, 2025 మే 2న దాని పురోగతికి పునరుజ్జీవం పోసే వరకు ప్రతి కీలక దశలోనూ ప్రధాని మోదీ అమరావతికి అండగా నిలిచారని కొనియాడారు. ఈ బిల్లు ముందుకు సాగడంలో కీలక పాత్ర పోషించిన కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు, కేంద్ర ప్రభుత్వానికి కూడా ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. విభేదాలను పక్కనపెట్టి అమరావతిని ఏకైక 'ప్రజా రాజధాని'గా పునరుద్ఘాటించిన అన్ని పార్టీలు, పార్లమెంట్ సభ్యులకు చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. గురువారం రాజ్యసభలో ఈ బిల్లును మూజువాణి ఓటుతో ఆమోదించినట్లు సభాధ్యక్షులు సి.పి. రాధాకృష్ణన్ ప్రకటించారు. ఈ సందర్భంగా ఎన్డీయే సభ్యులు హర్షధ్వానాలు చేశారు. దీంతో అమరావతి ఆంధ్రప్రదేశ్ ఏకైక, శాశ్వత రాజధానిగా చట్టబద్ధమైన గుర్తింపు పొందింది.



## అమెరికా లొంగిపోయేవరకు
## యుద్ధం కొనసాగుతుంది

- ఇరాన్ నౌకాదళం, వాయుసేన తీవ్రంగా బలహీనపడ్డాయన్న ట్రంప్
- ట్రంప్ చెప్పినట్లు తమ సైనిక సామర్థ్యాలను దెబ్బతినలేదన్న ఇరాన్
- మా ఆయుధ సంపత్తి గురించి అమెరికాకు సమాచారం లేదన్న ఇరాన్

**పెన్ పవర్ డెస్క్:**అమెరికా తమకు లొంగిపోయేవరకు ఈ యుద్ధం కొనసాగుతుందని ఇరాన్ హెచ్చరించింది. ఇరాన్ నౌకాదళం, వాయుసేన తీవ్రంగా బలహీనపడ్డాయని, వారి నాయకత్వాన్ని తీవ్రస్థాయిలో

మిగతా 2లో



## అమరావతి చట్టబద్ధత బిల్లుకు
## రాజ్యసభ ఆమోదం..
## వాకౌట్ చేసిన వైసీపీ

- అమరావతికి చట్టపరమైన భరోసా కల్పిస్తూ చట్టసవరణ బిల్లు
- రాజ్యసభలో చర్చ అనంతరం బిల్లుకు ఆమోదం
- ఇప్పటికే లోక్ సభలో బిల్లుకు ఆమోదం

**పెన్ పవర్ డెస్క్:**అమరావతి చట్టబద్ధత బిల్లుకు రాజ్యసభ ఆమోదం తెలిపింది. ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి చట్టపరమైన భరోసా కల్పిస్తూ ప్రవేశపెట్టిన ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టసవరణ బిల్లుకు రాజ్యసభలో కూడా ఆమోదం లభించింది. మూజువాణి ఓటుతో బిల్లుకు ఆమోదం తెలిపింది. ఇప్పటికే ఈ బిల్లుకు లోక్ సభ ఆమోదం తెలిపింది. ఈరోజు రాజ్యసభలో చర్చ అనంతరం ఆమోదం తెలిపింది. కేంద్ర హోంశాఖ సహాయమంత్రి నిత్యానందరాయ్ ఈ బిల్లును సభలో ప్రవేశపెట్టారు. కాంగ్రెస్ ఎంపీ రేణుకా చౌదరి ఈ బిల్లుపై చర్చను ప్రారంభించారు. బిల్లుపై చర్చ సమయంలో వైసీపీ ఎంపీలు వాకౌట్ చేశారు. రాజ్యసభలో బిల్లు ఆమోదం పొందిన అనంతరం రాజ్యసభ ఛైర్మన్ సీపీ రాధాకృష్ణన్ ఏపీ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. అమరావతికి తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీర్వాదం ఉంటుందని అన్నారు. కాగా, రాష్ట్రపతి ఆమోదం అనంతరం ఇది చట్టంగా మారనుంది. సభలో 11 పార్టీలకు చెందిన 17 మంది ఎంపీలు చర్చలో పాల్గొన్నారు. పది పార్టీలకు చెందిన ఎంపీలు మద్దతిచ్చారు.



## భారత నౌకలకు
## డోకా లేదు..

### హర్మూజ్ జలసంధిపై ఇరాన్ కీలక ప్రకటన

- హర్మూజ్ జలసంధిలో భారత నౌకల భద్రతపై ఆందోళన వద్దన్న ఇరాన్
- ఇజ్రాయెల్, అమెరికాతో ఉద్రిక్తతల నేపథ్యంలో జలసంధిపై ఆంక్షలు
- ఇప్పటివరకు 8 భారత నౌకలను సురక్షితంగా బయటకు పంపిన ఇరాన్
- భారత్‌కు రావాల్సిన మరో 19 నౌకలు ఇంకా జలసంధిలోనే చిక్కుకుపోయిన వైనం
- భారత్, చైనా, రష్యా వంటి మిత్ర దేశాలకు మాత్రమే అనుమతిస్తున్నట్లు ప్రకటన

మిగతా 2లో


## రాజధానికి పట్టిన గ్రహణం వీడింది..

### ఇంటింటా దీపాలు వెలిగించి సంబరాలు జరుపుకుందాం: మంత్రి నారా లోకేశ్

- అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ పార్లమెంట్లో బిల్లుకు ఆమోదం
- ఇంటింటా దీపాలు వెలిగించి సంబరాలు జరుపుకోవాలని లోకేశ్ పిలుపు
- #APThanksIndia హ్యాష్‌ట్యాగ్‌తో పోస్టులు పెట్టాలని సూచన
- రాజ్యసభలో బిల్లు పాసయ్యాక ఎంపీలతో మంత్రి లోకేశ్ భేటీ
- రాష్ట్రపతి ఆమోదం తర్వాత గెజిట్ విడుదల చేయనున్న కేంద్రం

**పెన్ పవర్ డెస్క్:**ఏపీ ఏకైక రాజధానిగా అమరావతికి చట్టపరమైన హామీ లభించింది. ఈ మేరకు ప్రవేశపెట్టిన ఏపీ పునర్విభజన చట్ట సవరణ బిల్లుకు పార్లమెంట్ ఉభయ సభలు ఆమో దముద్ర వేశాయి.

మిగతా 2లో






## నాడు హైదరాబాద్ అభివృద్ధికి
## చంద్రబాబు కృషి చేశారు

### తెలంగాణ బీజేపీ ఎంపీ

- విభజన తర్వాత అమరావతి రాజధానిగా సంకల్పం తీసుకున్నారన్న లక్ష్మణ్
- రెండు తెలుగు రాష్ట్రాల అభివృద్ధికి ఎన్డీయే కట్టుబడి ఉందన్న లక్ష్మణ్
- జగన్ హయాంలో మూడు ముక్కలాడి రైతులు, మహిళలను ఇబ్బంది పెట్టారని మండిపాటు

మిగతా 2లో





## హర్మూజ్ మార్గం పునరుద్ధరణే లక్ష్యం..
## 35 దేశాలతో భేటీకి భారత్ హాజరు

- హర్మూజ్ జలసంధి సంక్షోభంపై యూకే ఆధ్వర్యంలో 35 దేశాల సమావేశం
- ఈ కీలక భేటీకి భారత్‌ను ఆహ్వానించిన యునైటెడ్ కింగ్‌డమ్
- వర్చువల్ సమావేశానికి హాజరుకానున్న భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిశ్రీ
- ఇప్పటికే 6 భారత నౌకలు సురక్షితంగా జలసంధిని దాటాయని తెలిపిన విదేశాంగ శాఖ
- మిత్రదేశాలు సొంతంగా పోరాడాలంటూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వ్యాఖ్యలు


మిగతా 2లో

## ఉద్యోగులకు రూ.7,358 కోట్ల పెండింగ్
## బిల్లుల విడుదలకు గ్రీన్ సిగ్నల్

- ఏ మాత్రం నిధుల లభ్యత ఉన్నా పెండింగ్ బిల్లులను చెల్లించాలని ముఖ్యమంత్రి ఆదేశం
- బిల్లుల చెల్లింపుల్లో చిన్న కాంట్రాక్టర్లకు పెద్ద పీట వేయాలని ముఖ్యమంత్రి సూచన
- పెండింగ్ బిల్లుల చెల్లింపులపై ఆర్థిక శాఖ అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష

**పెన్ పవర్ డెస్క్:**గత ప్రభుత్వం నుంచి వారసత్వంగా వచ్చిన పెండింగ్ బిల్లుల చెల్లింపులపై గురువారం ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు ఆర్థిక శాఖపై సమీక్షించారు. ఈ మేరకు రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యో గుల పెండింగ్

మిగతా 2లో






## చరిత్రలో ప్రజా రాజధానిగా
## అమరావతి గుర్తుంటుంది

**పెన్ పవర్ డెస్క్:**తెలుగు ప్రజలందరికీ చరిత్రాత్మకమైన రోజు అని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. చరిత్రలో ప్రజా రాజధానిగా అమరావతి గుర్తుంటుందని చెప్పారు. రాజ్యసభలో అమరావతికి చట్టబద్ధత బిల్లును కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానం దరాయ్ ప్రవేశపెట్టారు. అనంతరం చర్చకు ఛైర్మన్ సీపీ రాధాకృష్ణన్ అనుమతించారు. ఈ సందర్భంగా రామ్మోహన్‌నాయుడు మాట్లాడారు. "అమరావతికి చట్టబద్ధత బిల్లు ప్రవేశపెట్టడాన్ని తెలుగు ప్రజలంతా గర్వంగా భావిస్తున్నారు. సంక్షోభాలను అవకాశాలుగా మలచుకోవడం మా నాయకుడు నేర్పించారు. ఏపీ రాజధాని గురించి

మిగతా 2లో

## హైదరాబాద్ సహా పలు నగరాల్లోని
## ఐప్యాక్ కార్యాలయాల్లో
## ఈడీ సోదాలు



- ఢిల్లీ, బెంగళూరు, హైదరాబాద్ కార్యాలయాల్లో ఏకకాలంలో ఈడీ సోదాలు
- బెంగాల్ బొగ్గు స్మగ్లింగ్ కేసుకు సంబంధించి ఈడీ సోదాలు
- గతంలో బెంగాల్‌లోని ఐప్యాక్ కార్యాలయాల్లో ఈడీ సోదాలు

మిగతా 2లో

## ఎడిటర్ వ్యూ

# భావజాలాన్ని అంతమొందించలేరు...!

నక్సలైట్ ఉద్యమం ముగింపు దినం 2026 మార్చి 31. అంటే దేశంలో కమ్యూనిజాన్ని స్థాపించే లక్ష్యంతో సాయుధ పోరాటం చేస్తున్న ఒక సిద్ధాంత పార్టీని నిర్మూలించాలనే కేంద్ర ప్రభుత్వ సంకల్పం దినం. ఈ కాలంలో వేలాది మావోయిస్టులు, పోలీసులు, నిర్భాగ్యులైన ఆదివాసీలు మరణించారు. ఈ ఆరు దశాబ్దాలలో మావోయిస్టు ఉద్యమం చాలా పొందింది, చాలా కోల్పోయింది. దినిని ఎవరూ నిరాకరించలేరు.

మార్క్సిస్టు-లెనినిస్టు, మావోయిస్టు సిద్ధాంతం బలంతో ప్రారంభమైన నక్సల్బరి ఉద్యమం క్రమంగా దేశమంతటా వ్యాపించింది. దీనికి ప్రధాన కారణం - కులం, మతం పేరుతో పేద వర్గాలపై ఉన్నత వర్ణాలు, పెట్టుబడిదారులు, సామంతుల అణచివేత, అన్యాయం, అత్యాచారాలు. మావోయిస్టు ఉద్యమం పేద, సర్వహారా వర్గాలపై జరుగుతున్న, చేస్తున్న అణచివేత, అన్యాయం, అసమానత, అత్యాచారాలు చేస్తున్న వారిని గుర్తించేలా చేసింది. స్వతంత్ర దేశ ప్రభుత్వాలు దీనిని సరిగ్గా గుర్తించి ఉంటే, ఇపుడు వేలాది, లక్షలాది మావోయిస్టులు, పోలీసులు, నిర్భాగ్యులైన ఆదివాసీలు చనిపోయేవారు కాదు. అణచివేత, అన్యాయం, అసమానత, అత్యాచారాలకు వ్యతిరేకంగా పోరాడేందుకు పేద, మధ్యతరగతి వర్గాల ప్రజలు నక్సలైట్ ఉద్యమం వైపు ఆకర్షితులయ్యారు. వేలాది మంది యువకులు ఈ ఉద్యమంలో చేరారు. ప్రజలను చైతన్యపరిచారు. ఆదివాసీలకు విద్యాబోధన చేసి, అనేక రకాల శిక్షణలు ఇచ్చారు. ప్రారంభంలో పోలీసులు, నక్సల్ వాదుల మధ్య పెద్ద శత్రుత్వం ఏమీ లేదు. నక్సలైట్లు గ్రామాల్లో సామంత వర్గాలకు వ్యతిరేకంగా తమ ఉద్యమాన్ని తీవ్రం చేశారు. దీన్ని చూసి సామంతులు ప్రభుత్వాలను సంప్రదించారు. ప్రభుత్వం సామంతుల భద్రత కోసం గ్రామాల్లో పోలీసులను పంపి నక్సలైట్లను తమ లక్ష్యంగా చేసుకుంది. ఇదే సమయంలో దేశంలో పెరుగుతున్న నక్సలైట్ ఉద్యమాన్ని అణచివేసేందుకు ప్రజాస్వామ్య ప్రభుత్వం నిషేధం విధించింది. దీన్ని చూసి నక్సలైట్లు తమ భద్రత కోసం ఆదివాసీ ప్రాంతాలకు వెళ్లి, ఖనిజ సంపద, ప్రకృతిని కాపాడేందుకు కృషి చేయడం ప్రారంభించారు. పెట్టుబడిదారులు, పెద్ద కంపెనీల ధనబలంతో రాజ్యాంగం మీద ప్రమాణం చేసి మళ్లీ అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం పెట్టుబడిదారుల, పెద్ద కంపెనీల కోసం మావోయిస్టులను అడవుల నుంచి తరిమేందుకు ఆపరేషన్ కగార్ ప్రారంభించింది. దీని ఫలితంగా పెద్ద ఎత్తున వేలాది మావోయిస్టులను బూటకపు ఎన్‌కౌంటర్లలో చంపివేయబట్టారు. కొంత మంది మావోయిస్టు నాయకులు లొంగిపోయారు. ఈ ప్రక్రియకు ముందు మావోయిస్టుల వైపు నుంచి అనేక శాంతి ప్రతిపాదనలు వచ్చాయి. అయినప్పటికీ, ప్రభుత్వం అన్ని ప్రతిపాదనలను తోసిపుచ్చింది, లొంగిపోండి లేదా ఎన్‌కౌంటర్‌లో చనిపోండి అని ప్రతిపాదన చేసింది. దేశాన్ని రక్షించే సైన్యాన్ని ఆధునిక ఆయుధాలతో తమ సొంత పౌరుల మీద దాడి చేసింది. దేశంలో ఇప్పటికీ అనేక మంది నక్సలైట్లు అడవుల్లో, జైళ్లలో ఉన్నారు. మావోయిస్టు పార్టీ అగ్ర నాయకుడు గణపతి ఇప్పటికీ అజ్ఞాతంలో ఉన్నారు. ఇదే సమయంలో ఒడిశా ఎమ్ఏడీసీ విభాగం కార్యదర్శి రజితా సాయుధ పోరాటం కొనసాగిస్తామని ప్రకటించారు. పార్టీ కోసం ప్రాణాలు త్యాగం చేసిన సహచరుల మరణం వృధా పోనివ్వమని ఆమె చెప్పారు. మావోయిస్టుల సాయుధ పోరాటం ప్రతీ హింస కోసమేనని అందరికీ తెలుసు. దేశ, ప్రపంచ పౌరులు మంచి ప్రత్యామ్నాయ ప్రభుత్వం కోసం వెతుకుతున్నారు. ప్రతి ఒక్కరూ మార్పు కోరుకుంటున్నారు. ఈ మార్పు మావోయిస్టు భావజాలం ద్వారా సాధ్యమవుతుంది. మావోయిస్టు భావజాలం ఇప్పటికీ ప్రజల్లో సజీవంగా ఉంది, భవిష్యత్తులో కూడా ఉంటుంది

# రాజధానికి పట్టిన గ్రహణం వీడింది..

- మొదటి పేజి తరువాయి

ఈ చారిత్రాత్మక పరిణామం నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా సంబరాలు జరుపుకోవాలని మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. దీంతో రాష్ట్ర ప్రజలు ఆనందోత్సాహాల్లో మునిగిపోయారు. ఈ విషయంపై మంత్రి నారా లోకేశ్ ఎక్స్ (శ) వేదికగా స్పందిస్తూ... "రాజధానికి పట్టిన గ్రహణం వీడి, ప్రజా రాజధానికి చట్టబద్ధత లభించింది" అని హర్షం వ్యక్తం చేశారు. ఈ చారిత్రాత్మక విజయాన్ని పురస్కరించుకుని నేడు రాత్రి 7 గంటలకు ప్రతి ఇంటి ముందు దీపాలు వెలిగించి వేడుకలు జరుపుకోవాలని ప్రజలను కోరారు. దీపాలతో సెల్ఫీ తీసుకుని 'మన రాజధాని మన గౌరవం' అంటూ చ్యారాష్ట్రుఅఎం×అఎఖు హ్యాష్‌ట్యాగ్‌తో సోషల్ మీడియాలో పోస్ట్ చేయాలని సూచించారు. బిల్లుపై చర్చ జరిగిన సమయంలో రాజ్యసభ గ్యాలరీ నుంచి లోకేశ్ ప్రక్రియను పర్యవేక్షించారు. బిల్లు ఆమోదం పొందాక, దీనికి సహకరించిన పలు పార్టీల ఎంపీలను ఆయన నేరుగా కలిసి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం రాజ్యసభ క్యాంటీన్‌లో వారితో భేటీ అయ్యారు. గురువారం రాజ్యసభలో ఈ బిల్లుపై దాదాపు రెండు గంటల పాటు చర్చ జరిగాక ఆమోదం లభించింది. తదుపరి ప్రక్రియలో భాగంగా కేంద్ర కేబినెట్ దీనికి పోస్ట్ ఫ్యాక్టో ర్యాటిఫికేషన్ చేసి, రాష్ట్రపతి ఆమోదానికి పంపనుంది. రాష్ట్రపతి ఆమోదం తర్వాత కేంద్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ జారీ చేయడంతో అమరావతికి చట్టబద్ధత ప్రక్రియ పూర్తవుతుంది.

# భారత నౌకలకు డోకా లేదు..

ఇజ్రాయెల్, అమెరికాతో నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో కీలకమైన హర్మూజ్ జలసంధిలో నౌకల రాకపోకలపై ఆంక్షలు విధించిన ఇరాన్.. భారత్‌కు కీలక హామీ ఇచ్చింది. "భారత మిత్రులకు ఎలాంటి ఆందోళన అవసరం లేదు. వారు సురక్షితంగా ఉన్నారు" అని భారత్‌లోని ఇరాన్ రాయబార కార్యాలయం గురువారం 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా ప్రకటించింది. ఈ భరోసాతో భారత్ కాస్త ఊపిరి పీల్చుకుంది.
ప్రపంచంలోని 20 శాతం ఇంధన రవాణా జరిగే హర్మూజ్ జలసంధి ఇరాన్ నియంత్రణలో ఉంది. ఫిబ్రవరి 28న ఇజ్రాయెల్, అమెరికాతో వివాదం మొదలైనప్పటి నుంచి ఇరాన్ ఈ మార్గంలో రాకపోకలను దాదాపు నిలిపివేసింది. అయితే భారత్, చైనా, రష్యా, ఇరాక్, పాకిస్థాన్ వంటి స్నేహపూర్వక దేశాల నౌకలను మాత్రమే అనుమతిస్తున్నట్లు ఇరాన్ స్పష్టం చేసింది. ఈ దిగ్బంధనం వల్ల భారత్ సహా పలు దేశాలకు ఇంధన సరఫరాలో తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఇప్పటికే 8 భారత నౌకలు హర్మూజ్ జలసంధిని సురక్షితంగా దాటాయి. వీటిలో దీఔ ఁ=, దీఔ జూవీ అనే రెండు ఎల్‌పీజీ క్యారియర్లు ఉన్నాయి. వీటి ద్వారా సుమారు 94,000 టన్నుల ఎల్‌పీజీ భారత్‌కు చేరింది. అయితే, భారత్‌కు రావాల్సిన ఎల్‌పీజీ, ముడిచమురు, ఎల్‌ఎన్‌జీతో కూడిన మరో 19 నౌకలు ఇంకా అక్కడే చిక్కుకుపోయాయని అధికారులు తెలిపారు.
ఇటీవల జరిగిన
మంత్రిత్వ శాఖల సమావేశంలో షిప్పింగ్ శాఖ ప్రత్యేక కార్యదర్శి రాజేశ్ కుమార్ సిన్హా ఈ వివరాలు వెల్లడించారు. చిక్కుకున్న నౌకల్లో భారత్‌కు చెందినవి 9 ఉండగా, విదేశీ జెండాలతో భారత్‌కు వస్తున్నవి 10 ఉన్నాయని ఆయన వివరించారు. ఈ సంక్షోభం కారణంగా మొత్తం 500 నౌకలు జలసంధిలో నిలిచిపోయినట్లు సమాచారం.

# హర్మూజ్ మార్గం పునరుద్ధరణే లక్ష్యం.. 35 దేశాలతో భేటీకి భారత్ హాజరు

ఇజ్రాయెల్, అమెరికా దాడుల నేపథ్యంలో ఇరాన్ మూసివేసిన హర్మూజ్ జలసంధి సంక్షోభం అంతర్జాతీయంగా తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ప్రపంచ ఇంధన రవాణాలో కీలకమైన ఈ మార్గాన్ని తిరిగి తెరిపించేందుకు యునైటెడ్ కింగ్‌డమ్ (యూకే) నడుం బిగించింది. ఇందులో భాగంగా 35 దేశాలతో నిర్వహిస్తున్న అత్యవసర సమావేశానికి భారత్‌ను కూడా ఆహ్వానించింది. గురువారం వర్చువల్‌గా జరిగే ఈ భేటీలో భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిశ్రీ పాల్గొంటారని విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ ధ్రువీకరించారు. భారత ఇంధన భద్రతకు హర్మూజ్ జలసంధి అత్యంత కీలకం. దేశం దిగుమతి చేసుకునే ముడి చమురులో 40శాతం, ద్రవీకృత సహజ వాయువు (ూచీ+)లో 50శాతం, ద్రవీకృత పెట్రోలియం గ్యాస్ (ూా+)లో 80శాతానిపైగా ఈ మార్గం గుండానే రవాణా అవుతుంది. ఈ నేపథ్యంలో భారత నౌకల రాకపోకలకు ఎలాంటి ఆటంకం కలగకుండా ఇరాన్‌తో పాటు ఇతర సంబంధిత దేశాలతో చర్చిస్తున్నామని జైస్వాల్ తెలిపారు. ఈ చర్చల ఫలితంగానే గత కొన్ని రోజుల్లో ఆరు భారత నౌకలు సురక్షితంగా జలసంధిని దాటగలిగాయని ఆయన వివరించారు. ఈ సంక్షోభంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనూహ్యంగా స్పందించారు. గతంలో జలసంధిని తెరిపించడం తన ప్రాధాన్యత అని చెప్పిన ఆయన, బుధవారం తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ట్రూత్ సోషల్' వేదికగా ప్లేటు ఫిరాయించారు. "మీ చమురు మీరే తెచ్చుకోండి. మీ కోసం మీరు పోరాడటం నేర్చుకోండి. అమెరికా ఇకపై మీకు సహాయం చేయదు" అంటూ యూకే వంటి మిత్రదేశాలకు ఆయన సూచించారు. ఇరాన్‌ను ఇప్పటికే దెబ్బతీశామని, కష్టమైన భాగం పూర్తయిందని ట్రంప్ పేర్కొన్నారు.
మరోవైపు యూకే ప్రధాని కీర్ స్టార్మర్ మాత్రం ఈ విషయంలో వెనక్కి తగ్గలేదు. ఫ్రాన్స్, జర్మనీ, జపాన్, యూఏఈ సహా 35 దేశాలు సముద్ర భద్రత పునరుద్ధరణకు కలిసి పనిచేయడానికి అంగీకరించాయని
ప్రకటించారు. నౌకాయాన స్వేచ్ఛను పునరుద్ధరించడం, చిక్కుకుపోయిన నౌకలు, సిబ్బంది భద్రతను పటిష్టం చేయడం, కీలక సరుకుల రవాణాను తిరిగి ప్రారంభించడం వంటి అంశాలపై ఈ సమావేశంలో చర్చిస్తామని తెలిపారు. యూకే విదేశాంగ కార్యదర్శి వైవెట్ కూపర్ అధ్యక్షతన జరిగే ఈ భేటీ అనంతరం, తదుపరి కార్యాచరణపై అధికారులు చర్చిస్తారని సమాచారం.

# అమెరికా లొంగిపోయేవరకు యుద్ధం కొనసాగుతుంది

- మొదటి పేజి తరువాయి

దెబ్బతీశా మని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై ఇరాన్ ధీటుగా స్పందించింది. ట్రంప్ చెప్పినట్లుగా తమ సైనిక సామర్థ్యాలు దెబ్బతినలేదని పేర్కొంది. అమెరికా అవమానానికి గురై, పశ్చాత్తాపపడి, లొంగిపోయే వరకు ఈ యుద్ధం కొనసాగుతుందని స్పష్టం చేసింది. ఈ మేరకు ఇరాన్ మిలిటరీ కమాండ్ ప్రధాన కేంద్రం అధికార ప్రతినిధి ప్రకటన చేయగా, ఇరాన్ అధికారిక మీడియా ప్రసారం చేసింది. తమ దేశ సైనిక బలం, విస్తృతమైన వ్యూహాత్మక సామర్థ్యాల గురించి అమెరికా నిఘా వర్గాలకు పూర్తి సమాచారం లేదని పేర్కొంది. వ్యూహాత్మక క్షిపణులు, సుదూర లక్ష్యాలను ఛేదించే డ్రోన్లు, అత్యాధునిక గగనతల రక్షణ వ్యవస్థలు, ప్రత్యేక ఆయుధాల ఉత్పత్తి కేంద్రాలతో పాటు సైనిక మౌలిక సదుపాయాలు ధ్వంసం చేశామని ట్రంప్ చేసిన వాదనలను ఇరాన్ ఖండించింది. అమెరికా రాతి యుగం నాటి నేరాలను ఆధునిక యుగానికి తీసుకువస్తోందని ఆరోపించింది. చిన్నారుల హత్యలు, మానవత్వానికి మచ్చతెచ్చే నేరాలకు పాల్పడుతోందని ఆరోపించింది.

# చరిత్రలో ప్రజా రాజధానిగా అమరావతి గుర్తుంటుంది

- మొదటి పేజి తరువాయి

ప్రజలకు స్పష్టత ఇస్తున్నాం. విభజన సమయంలో ఒక రాష్ట్రానికి రాజధాని ఉంది.. మరో రాష్ట్రానికి అలా లేకుండా వదిలేయడంతో సమస్య మొదలైంది. విభజనకు వ్యతిరేకం కాదు కానీ.. జరిగిన విధానం సరిగా లేదు. రాష్ట్ర విభజన దేశంలో తొలిసారి జరగలేదు. వాజ్‌పేయీ హయాంలో 3 రాష్ట్రాలు ఏర్పడ్డాయి. అప్పుడు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విభజన జరిగింది. రాష్ట్ర విభజన సమయంలో ఏపీకి రూ.16వేల కోట్ల రెవెన్యూ లోటు ఉంది. 5 కోట్ల మంది ఏపీ ప్రజలు సీఎం చంద్రబాబు వైపు ఆశగా ఎదురుచూశారు. తెలుగు ప్రజలకు ఆయన ఎన్నో ఆకాంక్షలు, విజన్ కల్పించారు. సంక్షోభాలను అవకాశాలుగా మలచుకుని ముందుకెళ్లారు. రాజధాని నిర్మాణానికి రైతులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి భూములిచ్చారు. ఆ తర్వాత వచ్చిన వైకాపా ప్రభుత్వం మూడు రాజధానుల నాటకమాడింది. రాజధాని అమరావతి కోసం ఉద్యమించిన రైతులను తీవ్రంగా హింసించారు. గర్భిణులు అని కూడా చూడకుండా లాఠీలతో కొట్టించారు. అమరావతి మహిళలకు సాష్టాంగ
నమస్కారం చేస్తున్నా. 2014లోనే అసెంబ్లీలో అమరావతిపై ఏకగ్రీవ తీర్మానం జరిగింది. చరిత్రలో ఏ రాజధాని చూసినా నదీ తీర ప్రాంతాల్లోనే విలసిల్లాయి. కృష్ణా నది తీరంలో అమరావతి నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఐకానిక్, వరల్డ్ క్లాస్ రాజధానిగా అమరావతిని తీర్చిదిద్దాలని లక్ష్యంగా నిర్దేశించుకుంది" అని రామ్మోహన్‌నాయుడు అన్నారు.

# నాడు హైదరాబాద్ అభివృద్ధికి చంద్రబాబు కృషి చేశారు

దూరదృష్టి గల నాయకుడిగా ఆనాడు హైదరాబాద్ అభివృద్ధికి చంద్రబాబునాయుడు కృషి చేశారని, విభజన తర్వాత ఏపీకి అమరావతి రాజధానిగా సంకల్పం తీసుకుని ముందుకు సాగుతున్నారని తెలంగాణ బీజేపీ నాయకుడు, రాజ్యసభ ఎంపీ డాక్టర్ కె. లక్ష్మణ్ అన్నారు. అమరావతికి ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారని, రెండు రాష్ట్రాల అభివృద్ధికి ఎన్డీయే కట్టుబడి ఉందని అన్నారు. అమరావతి చట్టబద్ధత బిల్లుపై రాజ్యసభలో చర్చ సందర్భంగా ఆయన మాట్లాడారు. వికసిత్ ఆంధ్రప్రదేశ్ కోసం వికసిత్ రాజధాని అవసరమని ఆయన అన్నారు. రాజధాని అమరావతి కోసం 29 వేలమంది రైతులు 33 వేల ఎకరాలు ఇచ్చారని గుర్తు చేశారు. భవ్య రాజధాని కోసం ఏపీ ప్రజలు కలలు కన్నారని పేర్కొన్నారు. ప్రధాని మోదీ వికసిత్ భారత్ సంకల్పం సాకారమయ్యేందుకు వికసిత్ ఆంధ్ర నిర్మాణం అవశ్యమన్నారు. రాజధాని అవసరమని, కానీ జగన్ తన హయాంలో మూడు ముక్కలాడి రైతులు, మహిళలను ఇబ్బందులకు గురి చేశారని ఆరోపించారు. రాజధాని కోసం చాలాకాలంగా పోరాడిన మహిళలకు, రైతులకు ఆయన శిరస్సు వంచి నమస్కరిస్తున్నట్లు తెలిపారు. అమరావతి బిల్లు కోసం దేశం మొత్తం ఆసక్తిగా చూస్తోందని అన్నారు. తెలుగు వారికి ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం కావాలని నాడు పొట్టి శ్రీరాములు 58 రోజులు నిరాహార దీక్ష చేసినా, నాటి కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించలేదని మండిపడ్డారు. ఆంధ్ర రాష్ట్రం కోసం ఆయన ప్రాణాలు త్యాగం చేశారని అన్నారు. ఆయన మరణానంతరం ప్రభుత్వం స్పందించి ఆంధ్ర రాష్ట్రం ఇచ్చిందని అన్నారు.

# హైదరాబాద్ సహా పలు నగరాల్లోని ఐప్యాక్ కార్యాలయాల్లో ఈడీ సోదాలు

పశ్చిమ బెంగాల్‌లో బొగ్గు స్మగ్లింగ్ కేసుకు సంబంధించి కేంద్ర దర్యాప్తు సంస్థ ఈడీ ప్రముఖ రాజకీయ కన్సల్టెన్సీ ఐప్యాక్ కార్యాలయాల్లో సోదాలు చేపట్టింది. హైదరాబాద్, బెంగళూరు, ఢిల్లీలోని ఐప్యాక్ కార్యాలయాల్లో ఏకకాలంలో ఈడీ అధికారులు సోదాలు చేపట్టారు. ప్రశాంత్ కిషోర్‌కు చెందిన ఐప్యాక్ ప్రస్తుతం పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో అధికార తృణమూల్ కాంగ్రెస్ పార్టీ కోసం పని చేస్తోంది. ఐప్యాక్ కన్సల్టెన్సీ డైరెక్టర్లలో ఒకరైన రిషిరాజ్ సింగ్‌కు చెందిన ప్రాంగణంపై కూడా దర్యాప్తు సంస్థ దృష్టి సారించింది. బొగ్గు స్మగ్లింగ్‌కు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో కొంతకాలంగా సోదాలు జరుగుతున్నాయి. గతంలో బెంగాల్‌లోని ఐప్యాక్ కార్యాలయాలు, ఐప్యాక్ అధినేత ఇళ్లలో ఈడీ సోదాలు నిర్వహించింది. నాడు సోదాల సమయంలో ముఖ్యమంత్రి మమతా బెనర్జీ స్వయంగా అక్కడకు వచ్చి, మీడియా ఎదుటే ఫైళ్లతో వెళ్తూ కనిపించడం చర్చకు దారితీసింది. సోదాల సమయంలో బెంగాల్ ప్రభుత్వం నుంచి ఆటంకాలు ఎదురయ్యాయని ఈడీ అప్పుడు ఆరోపించింది. ఈ వ్యవహారంపై సుప్రీంకోర్టులో విచారణ జరుగుతోంది. మరోవైపు, మమతా బెనర్జీ కేంద్ర దర్యాప్తు సంస్థ ఆరోపణలను ఖండించింది. సోదాల పేరుతో ఈడీ తన పరిధిని ఉల్లంఘించిందని ఆరోపించారు.

# ఉద్యోగులకు రూ.7,358 కోట్ల పెండింగ్ బిల్లుల విడుదలకు గ్రీన్ సిగ్నల్

- మొదటి పేజి తరువాయి

బిల్లుల చెల్లింపులపై ఆరా తీశారు. ఉద్యోగుల పెండింగ్ బిల్లుల చెల్లింపులు జరపాలని గతంలో ఇచ్చిన ఆదేశాలను ఏ మేరకు అమలు చేశారని అడిగారు. ముఖ్యమంత్రి సూచనల మేరకు కసరత్తు చేశామని, నిధుల లభ్యతను బట్టి చెల్లింపులను జరుపుతున్నామని అధికారులు వివరించారు.
ఉద్యోగులకు రిలీఫ్ ఇచ్చేలా మొత్తంగా రూ.7,358 కోట్ల మేర పెండింగ్ బిల్లుల విడుదలకు చర్యలు తీసుకున్నామని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. దీంట్లో భాగంగా ఇప్పటికే ప్రావిడెంట్ ఫండ్ బకాయిల కింద రూ.1,848 కోట్లను నేరుగా ఉద్యోగుల ఖాతాల్లో జమ చేశామని, అలాగే గ్రూప్ లైఫ్ ఇన్సూరెన్స్ కింద 4,793 మందికి సంబంధించిన రూ.76 కోట్ల చెల్లింపులు కూడా పూర్తి చేశామని వెల్లడించారు. వీటితో పాటు గ్రాట్యుటీ బకాయిల కింద రూ.3,411 కోట్లు, పెండింగులో ఉన్న రిటైర్డ్ ఉద్యోగుల లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ కింద రూ.1,800 కోట్లు, పోలీస్ శాఖకు సంబంధించి అదనపు సరెండర్ లీవుల నిమిత్తం రూ.223 కోట్ల బిల్లుల విడుదల ప్రక్రియ కొనసాగుతోందని మరో రెండు రోజుల్లో చెల్లింపులు పూర్తి చేస్తామని అధికారులు ముఖ్యమంత్రికి చెప్పారు. తల్లికి వందనం తర్వాత ఒకేసారి ఇంత పెద్ద మొత్తంలో చెల్లింపులు జరుపుతోంది ఉద్యోగులకు మాత్రమేనని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. నిధుల లభ్యతను బట్టి ఉద్యోగుల పెండింగ్ బిల్లుల సహా అన్ని రకాల పెండింగ్ బిల్లులకు చెల్లింపులు జరపాలని ముఖ్యమంత్రి దిశా నిర్దేశం చేశారు.
ఈ సందర్భంగా గత ప్రభుత్వ హయాంలో ఉద్యోగుల విషయంలో జరిగిన పరిణామాలు ప్రస్తావనకు వచ్చాయి. నాడు ఉద్యోగుల సొంత సొమ్మును కూడా నాటి ప్రభుత్వం ఇతర అవసరాలకు మళ్లించడంతో వారు తీవ్ర ఇబ్బందులుపడ్డారని, తమ నిధుల కోసం ప్రశ్నించిన నేతలపై కేసులు పెట్టి వేధించారనే అంశం చర్చకు వచ్చింది. ఇదే సమీక్షా సమావేశంలో వివిధ పనులు చేసిన కాంట్రాక్టర్లకు, మెటిరియల్ సరఫరా చేసిన వారికి జరపాల్సిన చెల్లింపులపైనా ముఖ్యమంత్రి ఆరా తీశారు. వివిధ శాఖలకు మెటీరియల్ సరఫరా చేసిన చిన్న చిన్న కాంట్రాక్టర్లకు రూ.614 కోట్ల బకాయిల చెల్లింపులు జరిపామని అధికారులు తెలిపారు. పనులు చేసిన, మెటిరీయల్ సరఫరా చేసిన వాళ్లకు బిల్లులు చెల్లింపులు జరిపే ప్రక్రియలో చిన్న కాంట్రాక్టర్లకు పెద్ద పీట వేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

పెన్ పవర్
కాకినాడ
డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా

# రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు ఘన స్వాగతం



**కాకినాడ, పెన్ పవర్,ఏప్రిల్ 02:** కాకినాడలోని జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం (జేఎన్టీయూ)లో నిర్వహిస్తున్న 12వ స్నాతకోత్సవంలో పాల్గొనేందుకు రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ గురువారం గన్నవరం విమానాశ్రయం నుంచి బయలుదేరి కాకినాడ జిల్లా పోలీసు పరేడ్ మైదానంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్, జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్, ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, జేఎన్టీయూకె వీసీ సి.ఎస్.ఆర్.కె. ప్రసాద్, ట్రైనీ కలెక్టర్ మనిషా, రాష్ట్ర రెడ్ క్రాస్ సంస్థ చైర్మన్ వై.డి. రామారావు, కాకినాడ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ, ఆర్డీవో ఎస్. మల్లి బాబు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ జె. సత్యవతి తదితరులు గవర్నర్‌కు ఘన స్వాగతం పలికారు. అనంతరం అక్కడి నుంచి జేఎన్టీయూ అలుమ్ని ఆడిటోరియంలో జరుగుతున్న 12వ స్నాతకోత్సవ కార్యక్రమంలో పాల్గొనేందుకు గవర్నర్ బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎం.ఆర్. శ్రీనివాసరావు, ఎస్బీ డీఎస్పీ సత్యనారాయణ, కాకినాడ రూరల్ తహసీల్దార్ ఎస్.ఎల్.ఎన్. కుమారి తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి పుష్కరాల దృష్ట్యా ఆలయాల అభివృద్ధికి శ్రీకారం

కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు





**ఆత్రేయపురం పెన్ పవర్ ఏప్రిల్ 3** రానున్న గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని ఆలయాలు, పుష్కర ఘాట్ల అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు చేపడుతోందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తెలిపారు. ర్యాలి గ్రామంలో గురువారం పలు ఆలయ నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. జగన్మోహిని కేశవ స్వామి, గోపాలస్వామి వారి ఆలయంలో రూ.28 లక్షల వ్యయంతో నిర్మించనున్న రాజగోపురానికి ఎమ్మెల్యే భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన ఆయనకు పాలకమండలి సభ్యులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. తదుపరి వాగ్దేవి నగర్ మహాలక్ష్మీ దేవి దేవస్థానంలో రూ.30 లక్షల వ్యయంతో నిర్మించనున్న ముత్యాలమ్మ అమ్మవారి ఆలయానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, భక్తులు పాల్గొన్నారు. పుష్కరాల సందర్భంగా భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే తెలిపారు.

## జయహో అమరావతి



**పెద్దాపురం, పెన్ పవర్, ఏప్రిల్ 2:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాశ్వత రాజధానిగా అమరావతిని గుర్తిస్తూ పార్లమెంట్ ఆమోదించిన సందర్భాన్ని పురస్కరించుకుని పెద్దాపురం మండలం కట్టమూరు గ్రామంలో గురువారం సంబరాలు మిన్నంటాయి. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయాన్ని రంగవల్లులు విద్యుత్ దీప అలంకరణలతో సుందరంగా అలంకరించారు. అనంతరం కట్టమూరు నీటి సంఘం అధ్యక్షుడు మాదిరెడ్డి రామకృష్ణ, టిడిపి నాయకులు సానిపిన రామకృష్ణ, తదితరులు కార్యాలయం వద్ద కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి చట్టపరమైన భరోసా కల్పిస్తూ పార్లమెంట్ ఉభయ సభలు ఏకగ్రీవ ఆమోదం తెలిపాయన్నారు. ఈ బిల్లును కేంద్రం రాష్ట్రపతికి పంపనుందన్నారు. ఈ బిల్లుపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సంతకం చేసిన తర్వాత గెజిట్ నోటిఫికేషన్ విడుదలకానుందని, దీంతో ఏపీ ఏకైక రాజధానిగా అమరావతి అమల్లోకి రానుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మజ్జి శ్రీనివాస్, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రామచంద్రపురంలో అభివృద్ధి పరుగులు

# రూ.2.73 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం

## ఒకేరోజు మూడు వాటర్ ట్యాంకులు ప్రారంభం

## త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

## – మంత్రి వాసంశెట్టి సుభాష్





**రామచంద్రపురం, పెన్ పవర్, ఏప్రిల్ 2:** రామచంద్రపురం నియోజకవర్గంలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ మరో కీలక అడుగు వేశారు. మొత్తం రూ.2 కోట్ల 73 లక్షల 96 వేల అంచనా వ్యయంతో చేపట్టిన త్రాగునీటి అభివృద్ధి పనులను గురువారం ప్రారంభించారు. ఒకేరోజు మూడు వాటర్ ట్యాంకులను ప్రారంభించడం పట్ల నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. చేపట్టిన అభివృద్ధి పనుల వివరాలు

ఉండూరు గ్రామంవాటర్ ట్యాంక్ నిర్మాణం, ఇంటింటికి మంచినీటి కుళాయి కనెక్షన్లుఅంచనా వ్యయం: రూ.76.50 లక్షలుసామర్థ్యం: 40,000 లీటర్లుఉండూరు హౌసింగ్ కాలనీవాటర్ ట్యాంక్ నిర్మాణం, ఇంటింటికి మంచినీటి కుళాయి కనెక్షన్లుఅంచనా వ్యయం: రూ.30.96 లక్షలుసామర్థ్యం: 20,000 లీటర్లు

ద్రాక్షారామ గ్రామంవాటర్ ట్యాంక్ నిర్మాణం, ఇంటింటికి మంచినీటి కుళాయి కనెక్షన్లుఅంచనా వ్యయం: రూ.1 కోటి 66.50 లక్షలుసామర్థ్యం: 2 లక్షల లీటర్లువేసవి ప్రారంభంలోనే రక్షిత మంచినీటి సౌకర్యాలు అందుబాటులోకి రావడంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రతి ఇంటికి త్రాగునీరు అందిస్తాం -- మంత్రి సుభాష్ఈ సందర్భంగా మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ, నియోజకవర్గంలో ఎక్కడా త్రాగునీటి సమస్య లేకుండా ప్రతి ఇంటికి శుద్ధమైన మంచినీరు అందించడం తమ లక్ష్యమని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, ఏఎంసీ చైర్మన్ అక్కల రేశ్వంత్ రాయ్, జనసేన ఇన్‌చార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్, ఏ.జి. రామారావు (డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆర్డబ్ల్యూఎస్ ), ఎస్. రాహుల్ (అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్), డి. చైతన్య కుమారి (అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్), టీడీపీ మండల అధ్యక్షులు కొత్తపల్లి శ్రీనుబాబు, సర్పంచ్ కొత్తపల్లి అరుణ, టేకుముడి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా టిఎస్ఎన్ విజయం




పెద్దాపురం, పెన్ పవర్, ఏప్రిల్ 2 : పెద్దాపురం బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా తటవర్తి సత్యనారాయణ విజయం సాధించినట్లు ఎన్నికల అధికారులు సారా మురళీ శ్రీనివాస్, పలివెల చినచంటి, కె.ఎస్.నాయుడు తెలిపారు. గురువారం బార్ కార్యవర్గం ఎన్నిక సందర్భంగా ఉదయం నుంచి సాయంత్రం వరకు అసోసియేషన్ భవనంలో సందడి నెలకొంది. బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడుగా చొక్కాకుల రవిబాబు, జనరల్ సెక్రటరీగా పైడిపల్లి నారాయణమూర్తి, జాయింట్ సెక్రటరీగా రాగం కామేశ్వరరావు, కోశాధికారిగా ఎస్.కె. వల్లిబాబు, లైబ్రరీ సెక్రటరీకి కొండ్రు సతీష్, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీ పేరిశెట్టి బాలకృష్ణ ఎన్నికయ్యారు. అలాగే లేడీ రిప్రజెంటేటివ్ గా సిలపరశెట్టి విశాలాక్షి, సీనియర్ ఎగ్జిక్యూటివ్స్ గా కందుల వెంకటచలం, చిటికెన చంద్రశేఖర్, సకురు దుర్గారావు, జూనియర్ ఎగ్జిక్యూటివ్స్ గా బొండు ప్రసాద్, డి. శివనాగు, వి.వి.వి.ఎస్. నారాయణమూర్తి, అత్తిలి ప్రభూజీ, లేడీ ఎగ్జిక్యూటివ్ గా కాపవరపు సూర్యప్రభ గెలుపొందారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ సాగింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని పలువురు న్యాయవాదులు, సిబ్బంది, తదితరులు అభినందించారు.

# సమన్వయంతో పనిచేస్తూ అభివృద్ధి సాధించాలి

## ఎంపీపీ కృష్ణారెడ్డి







**గంగవరం, పెన్ పవర్ ,ఏప్రిల్ 2:**అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తూ మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని ఎంపీపీ కృష్ణారెడ్డి సూచించారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మండలానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు ఆయా గ్రామాల్లో గల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకుని వచ్చారు. అలాగే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా మండలంలో వివిధ శాఖల ద్వారా అమలు చేయుచున్న సంక్షేమ పథకాలు పనుల పురోగతి వివరాలను అధికారులు ప్రజాప్రతినిధులకు వివరించారు. రానున్న వేసవికాలంలో గ్రామాల్లో త్రాగునీటి ఎద్దడి లేకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మణరావు, వైస్ ఎంపీపీ గంగాదేవి డిప్యూటీ ఎంపీడీవోలు నర్సింగరావు, గోపన్న దొర, ఎంఈఓ మల్లేశ్వరరావు, సిడిపిఓ సుచరిత ఆదిలక్ష్మి, ఏపీవో ప్రకాష్ కోఆప్షన్ సభ్యుడు ప్రభాకర్ రావు ,పలువురు ఎంపీటీసీలు ,సర్పంచులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అమరావతి నినాదాలతో మార్మోగిన జగ్గంపేట



**జగ్గంపేట, పెన్ పవర్, ఏప్రిల్ 2:** జయహో అమరావతి.. జయహో చంద్రబాబు నినాదాలతో జగ్గంపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయం దద్దరిల్లింది. రాష్ట్ర రాజధాని అమరావతి బిల్లు లోక్ సభ, రాజ్యసభల్లో ఏకగ్రీవంగా ఆమోదం పొంది, చట్టబద్ధత లభించడం పట్ల కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో ఘనంగా సంబరాలు నిర్వహించారు. జాతీయ జెండాలతో ర్యాలీ నిర్వహించి దీపాలతో జై అమరావతి అని జ్యోతి ప్రజ్వలన చేసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీ శ్రేణులు, ప్రజల్లో ప్రజా రాజధాని అమరావతి కి చట్టబద్రత కల్పించడంపై రాష్ట్రవ్యాప్తంగా ప్రజల్లో ఆనందం పెల్లుబికింది అని జగ్గంపేట నియోజకవర్గంలో కూడా భారీగా టపాసులు కాల్చి పార్టీ శ్రేణులు సంబరాలు అంబరాన్ని అంటేలా నిర్వహించారు అని అన్నారు. అమరావతి శాశ్వతం...అమరావతి అజేయం అనిజగన్మోహన్ రెడ్డి పాలనలో రాజధాని ఏదో చెప్పలేని దౌర్భాగ్యపు పరిస్థితి నుండి మా రాజధాని అమరావతి అని సగర్వంగా చెప్పుకునే పరిస్థితిని ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం, రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం తీసుకురావడం ప్రతి తెలుగువారు గర్వించదగిన విషయం అన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ, కేంద్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, నారా లోకేష్కి కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు.

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసిఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# జిల్లా ప్రజా పరిషత్ స్థాయి సంఘ సమావేశాలు నిర్వహణ






**కాకినాడ, పెన్ పవర్,ఏప్రిల్ 02:** ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రజా పరిషత్ స్థాయి సంఘ సమావేశాలు గురువారం జిల్లా ప్రజా పరిషత్ ఛైర్మన్
విప్పర్తి వేణుగోపాలరావు అధ్యక్షతన నిర్వహించ బడ్డాయి. 1, 2, 4, 7వ స్థాయి సంఘాలు ఛైర్మన్ విప్పర్తి వేణుగోపాల రావు అధ్యక్షతన,3వ స్థాయి సంఘం వైస్ చైర్‌పర్సన్ బుర్రా అనుబాబు అధ్యక్షతన,5వ స్థాయి సంఘం ఛైర్‌పర్సన్ రొంగల పద్మావతి అధ్యక్షతన, 6వ స్థాయి సంఘం వైస్ చైర్‌పర్సన్ మేరుగు పద్మలత అధ్యక్షతన సమావేశాలు జరిగాయి. ఈ సమావేశాలకు గౌరవ సభ్యులు, శాశ్వత ఆహ్వానితులు, శాసన మండలి సభ్యులు, నాలుగు జిల్లాలకు చెందిన వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరై పలు అంశాలపై చర్చించి ఆమోదించారు.మొదటగా ఛైర్మన్ వేణుగోపాలరావు వివిధ అభివృద్ధి పథకాలపై సమీక్ష నిర్వహించారు. ఆర్థిక, ప్రణాళిక,గ్రామీణాభివృద్ధి,రహదారులు, విద్య, వైద్యం, తాగునీరు,పారిశుద్ధ్యం, జాతీయ ఉపాధి హామీ పథకం, గృహ నిర్మాణం, విద్యుత్ తదితర అంశాల పురోగతిని అధికారులతో చర్చించారు.
వేసవి దృష్ట్యా మండలాల్లో తాగునీటి కొరత తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని,చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులకు సూచించారు.ఉపాధి హామీ పనుల్లో జడ్‌పీటీసీ సభ్యులకు ప్రాధాన్యత ఇవ్వాలని డ్వామా అధికారులను కోరారు.అలాగే ఉపాధి హామీ పథకానికి నిధుల కేటాయింపులో కేంద్రం 90:10 నిష్పత్తిని కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని సభ్యులు అభిప్రాయపడ్డారు. గ్రామాల్లో దోమల నివారణకు చర్యలు చేపట్టాలని మెడికల్ ఌ హెల్త్ శాఖను ఆదేశించారు. పి.హెచ్.సీ ల్లో కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్సల విషయంలో కొన్ని చోట్ల వస్తున్న ఇబ్బందులను నివారించి ప్రజలకు అనుకూలంగా సేవలు అందించాలని సూచించారు. పంటల రక్షణకు వ్యవసాయ, సెరికల్చర్ శాఖలు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు."ఎల్ నినో" ప్రభావంతో వర్షాల ఆలస్యాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ముందస్తుగా నీటి విడుదలకు చర్యలు తీసుకుంటోందని, రైతులు కూడా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో కోతుల సమస్యపై తక్షణ చర్యలు తీసుకోవాలని సభ్యులు డిమాండ్ చేశారు.సమావేశం అనంతరం ఛైర్మన్ మీడియాతో మాట్లాడుతూ, ఏడు స్థాయి సంఘ సమావేశాలు విజయవంతంగా జరిగాయని తెలిపారు. గ్రామస్థాయిలో పారిశుధ్య కార్యక్రమాలు పటిష్టంగా అమలు చేయాలని అధికారులకు సూచించినట్లు చెప్పారు. ముఖ్యంగా వేసవిలో తాగునీరు, రహదారులు, పంటల రక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పేర్కొన్నారు.ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సీఈవో వి.వి.వి. లక్ష్మణరావు, డిప్యూటీ సీఈవో జి.యస్. రాంగోపాల్, వివిధ శాఖల జిల్లా అధికారులు, జిల్లా ప్రజా పరిషత్ పరిపాలన అధికారి మందపల్లి బుజ్జిబాబు తదితరులు పాల్గొన్నారు.

## బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ 316వ వర్థంతి వేడుకలు





**ఆత్రేయపురం పెన్ పవర్ ఏప్రిల్ 2:** బహుజనుల రాజ్యాధికార సాధన కోసం తన ప్రాణాలను సైతంలెక్కచేయకుండా అన్యాయ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన మహా విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ 316వ వర్ధంతి సందర్భంగా ర్యాలి గ్రామంలో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని గౌడ రామాలయం వద్ద ఏర్పాటు చేసిన ఆయన విగ్రహానికి రాష్ట్ర గౌడ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ మట్ట వీరబాబు గౌడ పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ చిన్న సైన్యంతో ప్రారంభించి వేలాది మంది గెరిల్లా సైన్యాన్ని నిర్మించి సామాజిక న్యాయం కోసం పోరాడిన గొప్ప యోధుడని కొనియాడారు. బహుజనుల హక్కుల సాధనలో ఆయన పోరాటం స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. నేటి తరానికి ఆయన జీవిత గాథ ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు.అలాగే పలువురు నాయకులు మాట్లాడుతూ పాపన్న గౌడ సేవలను స్మరించుకుని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరై ఆయనకు ఘనంగా నివాళులర్పించారు.
ఈ కార్యక్రమంలో అయినవిల్లి సత్తిబాబు గౌడ్, నంగెద్ద రంగారావు గౌడ్, వంకా రామకృష్ణ గౌడ్, గుడెల్ల నాగేంద్ర గౌడ్, అత్తిలి వెంకటేశ్వరరావు గౌడ్, మట్ట వెంకటేశ్వరావు, చిటికెన రవి, బుడ్డిగ అయ్యన్న, అత్తిలి చిరంజీవి, గుడెల్ల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వాడపల్లి వెంకన్న చక్రస్నానం ఘనంగా

### అత్యధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు





**ఆత్రేయపురం పెన్ పవర్ ఏప్రిల్ 3** వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో వార్షిక దివ్య కల్యాణోత్సవాల్లో భాగంగా 6వ రోజు గురువారం చక్రస్నానం కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.గౌతమి నది తీరంలో ప్రత్యేకంగా ఏర్పాట్లు చేసి స్వామివారికి చక్రస్నానం చేయించడం జరిగింది. ఈ పవిత్ర కార్యక్రమంలో వేలాది మంది భక్తులు పాల్గొని ఆధ్యాత్మిక ఆనందాన్ని పొందారు.
ఈ కార్యక్రమాన్ని ఆలయ చైర్మన్ ముదునూరి వెంకటరాజు, డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు ఆధ్వర్యంలో సమగ్రంగా నిర్వహించారు. ధర్మకర్తల మండలి సభ్యులు చలుమూరి రాంబాబు, సరెళ్ల సరిత, చింతపల్లి సత్యనారాయణ, తమ్మన సాయిప్రసాద్, మసకపల్లి త్రిమూర్తులు, వాడపల్లి సుందర శేషావతారం తదితరులు పాల్గొన్నారు.అర్చకులు వేదమంత్రాల నడుమ శాస్త్రోక్తంగా కార్యక్రమాన్ని నిర్వహించగా, ఆలయ సిబ్బంది .పోలీస్ సిబ్బంది సహకారంతో ఏర్పాట్లు సజావుగా జరిగాయి.పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారిని దర్శించుకొని ఆశీర్వాదాలు పొందారు.

## ఫౌజ్ పెన్షన్లు పంపిణీ చేసిన గండేపల్లి గ్రామ టిడిపి అధ్యక్షులు బొల్లంరెడ్డి రామకృష్ణ



**గండేపల్లి,పెన్ పవర్, ఏప్రిల్,2** మండల కేంద్రమైన గండేపల్లి గ్రామంలో పౌజ్ పెన్షన్లు పంపిణీ చేసిన గ్రామపార్టీ అధ్యక్షులు బొల్లంరెడ్డి రామకృష్ణ గండేపల్లి గ్రామంలో ఇటీవల మరణించిన రెడ్డి మహేష్ పెన్షన్ భార్య మంగ కు అలాగే ఇటీవల మరణించిన పాలిశెట్టి అప్పారావు పెన్షన్ భార్య సరస్వతికి, అలాగే ఇటీవల మరణించిన కండెల్లి నాగేశ్వరావు (రాజు) పెన్షన్ భార్య పాపకు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా బొల్లంరెడ్డి రామకృష్ణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఒక నిబద్ధతతో పనిచేస్తుంది అనడానికి నిదర్శనం సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమం అని ఆయన అన్నారు. భర్త చనిపోయిన భార్యకు భర్త పెన్షన్ ఆ తర్వాత నెలలో అందిస్తూ ఆ కుటుంబాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆదుకుంటున్నారని అభివృద్ధి సంక్షేమం సమాంతరంగా అందిస్తూ అన్ని వర్గాల ఆదరణ కూటమి ప్రభుత్వం పొందుతుందని బొల్లంరెడ్డి రామకృష్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో గండేపల్లి గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొల్లంరెడ్డి రామకృష్ణ, ఆళ్ల సత్తిబాబు, పైల వెంకన్న, చిటికెల కన్నబాబు, పెనుగాడి నాగరాజు, సనుమూరి అప్పారావు, సచివాలయం సిబ్బంది రాజీ, కావ్య తదితరులు పాల్గొన్నారు.

## రావులపాడులో అభినందన సభ ఐదేళ్ల అభివృద్ధిపై ప్రశంసలు





**రావులపాలెం పెన్ పవర్ ఏప్రిల్ 3**, రావులపాడు గ్రామాభివృద్ధికి ఐదేళ్లుగా చేసిన సేవలకు గుర్తింపుగా రావులపాడు గ్రామపంచాయతీలోగురువారం అభినందన సభ నిర్వహించారు. సర్పంచ్ మట్ట సత్యదేవి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.పంచాయతీ సెక్రటరీ చిక్కాల వీరమాత సమక్షంలో జరిగిన సభలో గత ఐదేళ్లలో గ్రామంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను గ్రామస్తులు కొనియాడారు. మౌలిక వసతుల మెరుగుదల, పారిశుద్ధ్యం, తాగునీటి సదుపాయాల కల్పన వంటి అంశాల్లో సాధించిన పురోగతిని ప్రత్యేకంగా ప్రస్తావించారు.ఈ సందర్భంగా కష్టపడి పనిచేసిన సర్పంచ్ మట్ట సత్యదేవి, వార్డు సభ్యులను గ్రామ ప్రజలు ఘనంగా అభినందించారు. తన పదవీకాలంలో సహకరించిన వార్డు సభ్యులు, అధికారులు, గ్రామ ప్రజలందరికీ సర్పంచ్ కృతజ్ఞతలు తెలిపారు.
గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని, అందరూ కలిసి పనిచేస్తేనే గ్రామం మరింత అభివృద్ధి సాధిస్తుందని ఆమె పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇదే సహకారం కొనసాగించాలని సర్పంచ్ పిలుపునిచ్చారు.

# అమరావతి శాశ్వత రాజధాని గుర్తింపుపై వేడుకలు




**జగ్గంపేట, పెన్ పవర్, ఏప్రిల్ 2:** అమరావతిని రాష్ట్ర శాశ్వత రాజధానిగా చట్టబద్ధ గుర్తింపు ఇవ్వనున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మార్గదర్శకాల మేరకు జగ్గంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.చెన్నారావు ఆధ్వర్యంలో విద్యార్థులు, అధ్యాపకులు కలిసి ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ చెన్నారావు అమరావతి ప్రాముఖ్యత, రాష్ట్ర అభివృద్ధిలో దాని పాత్ర, చారిత్రాత్మక నేపథ్యం గురించి విద్యార్థులకు వివరించారు. తదుపరి విద్యార్థులు, సిబ్బంది కలిసి కేక్ కట్ చేశారు.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 316 వర్ధంతి వేడుకలు



**అమలాపురం/అంబాజీపేట, ఏప్రిల్ 2:**అమలాపురం రూరల్ మండలం కామనగరువు చల్లపల్లి రోడ్డులో ఉన్న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. పాపన్న గౌడ్ చరిత్రను గుర్తుకు తెచ్చుకుని ఆయన సేవలను కొనియాడారు. పాపన్న గౌడ్ ఎందరికో ఆదర్శమన్నారు.
ఈ కార్యక్రమంలో రాజులపూడి సత్యనారాయణ, కామన సత్యనారాయణ, వేములు శ్రీనివాస్ గౌడ్, రాజులపూడి భాస్కరరావు, వాక శ్రీనివాస్, రాజులపూడి చిన్న స్వామి, కామన లక్ష్మీ వెంకటేశ్వరరావు, వేముల రాంబాబు తదితరులు పాల్గొన్నారు

## బీసీల హక్కుల సాధనకు మద్దతుగా కరపత్రాల పంపిణీ

### విజయవాడలో ఏప్రిల్ 11 జరిగే ఆమరణ నిరాహార దీక్షకు బీసీ ప్రతి ఒక్కరు మద్దతు తెలపండి



**ఆత్రేయపురం పెన్ పవర్ ఏప్రిల్ 2 :** బీసీల హక్కుల సాధన కోసం ఏప్రిల్ 11న చేపట్టనున్న ఆమరణ నిరాహార దీక్షకు మద్దతుగా రాష్ట్ర వ్యాప్తంగా బీసీ సంఘాలు, కుల సంఘాలు ఐక్యంగా ముందుకు రావాలని బీసీవై పార్టీ అధినేత బోడె రామచంద్ర యాదవ్‌కు మద్దతుగా రాష్ట్ర బీసీవై పార్టీ ఎగ్జిక్యూటివ్ సభ్యుడు మట్ట వీరబాబు గౌడ పిలుపునిచ్చారు.ఈ నేపథ్యంలో ఆత్రేయపురం మండలంలోని గ్రామాల్లో పర్యటిస్తూ ఆయన కరపత్రాలను పంపిణీ చేశారు. ర్యాలి గ్రామంలో గౌడ సంఘ పెద్దలను కలిసి దీక్షకు మద్దతు తెలపాలని కోరారు. బీసీల కోసం పోరాటం చేస్తున్న నాయకుడికి అందరూ అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు.అలాగే నూతన ప్రభుత్వం ఏర్పడినప్పుడు ఇచ్చిన హామీలన్నీ తక్షణమే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. బీసీల సంక్షేమానికి సంబంధించిన అంశాల్లో ప్రభుత్వం స్పష్టమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.కుల గణన నిర్వహణ, దీజ కార్పొరేషన్‌కు తగిన నిధుల కేటాయింపు, విద్యా ఉద్యోగ సమస్యల పరిష్కారం, స్థానిక సంస్థల్లో 44 శాతం రిజర్వేషన్ల అమలు వంటి ప్రధాన డిమాండ్‌లతో ఈ ఆమరణ నిరాహార దీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో స్థానిక బీసీ నాయకులు, గౌడ సంఘ సభ్యులు పాల్గొని దీక్ష విజయవంతం కావాలని ఆకాంక్షించారు.

## భానుగుడి పీహెచ్‌సీలో బాలికలకు హెచ్‌పీవీ టీకాలు పంపిణీ




**కాకినాడ, పెన్ పవర్, ఏప్రిల్ 2:**కాకినాడ భానుగుడి వద్ద ఉన్న పీహెచ్‌సీలో డా. రవి ఆధ్వర్యంలో, జనసేన వీరమహిళ డా. రజనీ దీప అధ్యక్షతన 14 సంవత్సరాల లోపు బాలికలకు హెచ్‌పీవీ టీకాలు అందజేసి, వారికి సర్టిఫికెట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జనసేన వీరమహిళ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సివిల్ సప్లయ్స్ డైరెక్టర్ కదలి ఈశ్వరి మాట్లాడుతూ, "భారత ప్రభుత్వం చేపట్టిన హెచ్‌పీవీ టీకా కార్యక్రమం బాలికల ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. 14 సంవత్సరాల లోపు బాలికలకు ఒక్క డోస్ సరిపోతుంది. పెద్ద వయస్సు వారికి మూడు డోసులు అవసరం అవుతాయి. క్యాన్సర్ వచ్చిన తర్వాత బాధపడటం కంటే, ముందే నివారించడం ఎంతో మంచిది" అని తెలిపారు. తల్లిదండ్రులు తమ ఆడపిల్లలకు సరైన సమయంలో ఈ టీకా వేయించాలని సూచించారు.
డా. రజనీ దీప మాట్లాడుతూ, "హ్యూమన్ పాపిలోమా వైరస్ (హెచ్ పి వి) మహిళల్లో గర్భాశయ క్యాన్సర్‌కు ప్రధాన కారణం. ఈ టీకా తీసుకోవడం ద్వారా భవిష్యత్తులో ఆ ప్రమాదాన్ని తగ్గించుకోవచ్చు. 9 నుండి 14 సంవత్సరాల మధ్య వయస్సు గల బాలికలకు ఈ టీకా అత్యంత ప్రభావవంతంగా పనిచేస్తుంది. ఇది గర్భాశయ క్యాన్సర్‌తో పాటు యోని,గొంతు క్యాన్సర్లను కూడా నివారించడంలో సహాయపడుతుంది" అని వివరించారు.ప్రముఖ దంత వైద్య నిపుణులు డా. అడ్డాల సత్యనారాయణ మాట్లాడుతూ, "వైరస్ బారిన పడకముందే ఈ టీకా వేయించడం వల్ల 90 శాతం పైగా రక్షణ లభిస్తుంది. ఇది సురక్షితమైన టీకా మరియు దీర్ఘకాలిక రక్షణను అందిస్తుంది. ప్రభుత్వం అందిస్తున్న ఈ ఆరోగ్య పథకాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి" అని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు ఈ టీకా తప్పనిసరిగా వేయించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో చక్రవర్తి, జనసేన నాయకులు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, పీహెచ్‌సీ సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఆదిత్య యూనివర్సిటీ లో విజయవంతంగా "బ్లాక్ చైన్ టెక్నాలజీ -2026"వర్క్ షాప్

**గండేపల్లి, పెన్ పవర్, ఏప్రిల్, 2**
గండేపల్లి మండలం సూరంపాలెం: అదిత్య విశ్వవిద్యాలయం, ఫ్రెష్‌మెన్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన "బ్లాక్ చైన్ టెక్నాలజీ –2026" నాలుగు రోజుల సాంకేతిక వర్క్‌షాప్ (మార్చి 30 నుంచి ఏప్రిల్ 2 వరకు) విజయవంతంగా ముగిసినట్లు డిప్యూటీ ప్రో.ఛాన్సలర్ డా. మేడపాటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం విద్యార్థులకు ఆధునిక బ్లాక్‌చైన్ సాంకేతికతపై సమగ్ర అవగాహన కల్పించేందుకు నిర్వహించబడింది అని డా. ఎం.ఎస్. రెడ్డి తెలిపారు. ఈ వర్క్‌షాప్‌లో రిసోర్స్ పర్సన్‌గా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి శిక్షణ సంస్థ ప్రతినిధి ఏ.ఆర్. కుమార్ పాల్గొని బ్లాక్‌చైన్ యొక్క ప్రాథమిక సూత్రాలు, డిసెంట్రలైజ్డ్ సిస్టమ్స్, స్మార్ట్ కాంట్రాక్ట్స్, క్రిప్టోగ్రఫీ, మరియు రియల్‌టైమ్ అప్లికేషన్లపై ప్రాయోగిక శిక్షణ అందించారు. విద్యార్థులు బ్లాక్‌చైన్ నెట్‌వర్క్ నిర్మాణం, ట్రాన్సాక్షన్ ప్రక్రియలు మరియు సెక్యూరిటీ అంశాలపై లోతైన అవగాహన పొందారు.నాలుగు రోజుల పాటు జరిగిన ఈ కార్యక్రమంలో హ్యాండ్స్-ఆన్ సెషన్స్, ఇంటరాక్టివ్ చర్చలు, మరియు ప్రాక్టికల్ డెమోలను నిర్వహించి విద్యార్థులలో సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించారు. విద్యార్థులు చిన్న ప్రాజెక్టుల రూపంలో బ్లాక్‌చైన్ ఆధారిత పరిష్కారాలను రూపొందించి తమ ప్రతిభను చాటుకున్నారు.

ఈ కార్యక్రమానికి వైస్-చాన్స్‌లర్ డా. ఎం. బి. శ్రీనివాస్, ప్రో వైస్-చాన్స్‌లర్ (ఇంజినీరింగ్ & సైన్స్) డా. ఎ. రమేష్, ప్రో వైస్-చాన్స్‌లర్ (అకాడమిక్స్) డా. ఎస్. రామ శ్రీ, ఫ్రెష్‌మన్ విభాగం అసోసియేట్ డీన్ డా. ఎ. వనతి, మరియు ఫ్రెష్‌మన్ ఇంజినీరింగ్ విభాగం అధిపతులు డా. బి. జ్యోతి, డా. ఎస్. సతీష్, ఇతర అధ్యాపకులు హాజరయ్యారు.ఈ వర్క్‌షాప్ ద్వారా విద్యార్థులు బ్లాక్‌చైన్ టెక్నాలజీపై ప్రాక్టికల్ అవగాహనతో పాటు పరిశోధన మరియు పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా ఆవిష్కరణ త్మక ఆలోచన అభివృద్ధి చేసుకునే అవకాశం పొందారు. నిర్వాహకులు ఈ కార్యక్రమం విద్యార్థుల భవిష్యత్ సాంకేతిక అభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు.





## అమరావతి రాజధాని చట్టబద్ధతపై అమలాపురం నియోజకవర్గంలో మిన్నంటిన సంబరాలు




**అమలాపురం/అంబాజీపేట, పెన్ పవర్, ఏప్రిల్ 2:** ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ ఉభయ సభల్లో చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్న కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతగా, అమలాపురం నియోజకవర్గంలో సంబరాలు అంబరాన్ని తాకాయి. స్థానిక శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు ఆదేశాల మేరకు, అమలాపురం నియోజకవర్గం పేరూరు‌-జంక్షన్ వద్ద కూటమి నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున విజయోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ, అమరావతిని ఏకైక రాజధానిగా ప్రకటించి చట్టబద్ధత కల్పించడం ద్వారా ఐదు కోట్ల ఆంధ్రుల కలలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నిజం చేశారని కొనియాడారు. రాజధాని రైతులకు న్యాయం జరిగిందని, రాష్ట్ర భవిష్యత్తుకు ఇది ఒక శుభ సూచకమని వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కూటమి పార్టీల కార్యకర్తలు మరియు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. జంక్షన్ వద్ద బాణసంచా కాల్చి, స్వీట్లు పంపిణీ చేసి జై అమరావతి, జై కూటమి అంటూ నినాదాలు చేశారు. ఈ నిర్ణయంతో రాష్ట్ర అభివృద్ధి పరుగులు పెడుతుందని కార్యకర్తలు ఆశాభావం వ్యక్తం చేశారు.

## అంబాజీపేట ఎస్ఐగా సుభానీ



**అంబాజీపేట, పెన్ పవర్, ఏప్రిల్ 2:** అంబాజీపేట ఎస్ఐగా షేక్ సుభానీ బాధ్యతలు స్వీకరించారు. జిల్లాఎస్పి రాహుల్ మీ నా ఆదేశాల మేరకు ఇదే జిల్లానుండి బదిలీపై అంబాజీపేట వచ్చానన్నారు. ఇంతవరకు ఇక్కడ విధులు నిర్వహిస్తున్న కే. చిరంజీవి జిల్లా ఎస్పి కార్యాలయానికి వీఆర్లోవెళ్ళారు. ఈ సందర్భంగా ఎస్ఐసుభానీ మాట్లాడుతూ ప్రజలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, సిబ్బంది సహకారంతో శాంతి భద్రతలను పరిరక్షిస్తామన్నారు. ముఖ్యంగా అసాంఘికకార్యక్రమాలపై ఉక్కుపాదం మోపుతామన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పకుండా నిబంధనలు పాటించాలని హెల్మెట్ ధరించాలని సూచించారు. అలాగే గంజాయి, ఇతరడ్రగ్స్పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తామన్నారు. అతిముఖ్యంగా మహిళా రక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తామన్నారు.

## చింతలూరులో హనుమాన్ విజయోత్సవ పూజలు



**ఆలమూరు, పెన్ పవర్, ఏప్రిల్ 02;** మండలంలోని చింతలూరు గ్రామంలో ఉన్న అభయాంజనేయ స్వామి ఆలయంలో గురువారం చైత్ర పౌర్ణమి సందర్భంగా హనుమాన్ విజయోత్సవ పూజలు నిర్వహించారు. స్వామివారికి పాలాభిషేకం, పుష్పార్చనలు చేశారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. హనుమాన్ విజయోత్సవాన్ని తెలంగాణలో హనుమజ్జయంతిగా జరుపుకుంటారని, ఆంధ్రప్రదేశ్ లో వైశాఖ శుద్ధ దశమి హనుమజ్జయంతిగా జరుపుకోవడం ఆనవాయితీ అని అర్చకులు పెదపూడి సంతోష్ తెలిపారు.

## ప్రజా ప్రతినిధులకు ఈ నెల 4న రావులపాలెం సిఆర్సీలో ఘన సత్కారం

**వైఎస్ఆర్సీపీ జిల్లా అధ్యక్షులు జగ్గిరెడ్డి ఆధ్వర్యంలో**
**మండల కన్వీనర్ తమ్మన వెల్లడి**



**ఆలమూరు, పెన్ పవర్, ఏప్రిల్ 02;** కొత్తపేట నియోజకవర్గ పరిధిలోని నాలుగు మండలాల ప్రజా ప్రతినిధులు అందరికి ఈనెల నాలుగున డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్ఆర్సీపీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి ఆధ్వర్యంలో ఘన సత్కారం జరగనున్నట్లు ఆపార్టీ మండల కన్వీనర్ తమ్మన శ్రీనివాస్ తెలిపారు. ఈసందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకూ ప్రజలకు విశేష సేవలను అందించి నేటితో పదవీ కాలం పూర్తి చేసుకుంటున్న సర్పంచ్ లతో పాటు ఎంపీపీ, జడ్పీటీసీ, ఎంపీటీసీ, వార్డు సభ్యులందరికి పార్టీలకు అతీతంగా రావులపాలెం సీఆర్సీలో ఈసత్కార మహోత్సవాన్ని మాజీ ఎమ్మెల్యే జగ్గిరెడ్డి ఏర్పాటు చేశారన్నారు. ప్రజాప్రతినిధులందరూ శనివారం ఉదయం తొమ్మిది గంటలకు రావులపాలెం వైఎస్ఆర్సీపీ కార్యాలయానికి చేరుకోవాలని మండల కన్వీనర్ తమ్మన విజ్ఞప్తి చేశారు.

# వానపల్లి రాజకీయాల్లో విశ్వాసం -- 25 ఏళ్లుగా ఒకే కుటుంబ ఆధిపత్యం

కొత్తపేట, పెన్ పవర్, ఏప్రిల్2;
డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని కొత్తపేట నియోజకవర్గం వానపల్లి గ్రామం గత 25 సంవత్సరాలుగా ఒక ప్రత్యేక రాజకీయ సంస్కృతికి నిలయంగా నిలుస్తోంది. గ్రామ ప్రజలు నిరంతరం ఒకే కుటుంబంపై విశ్వాసం ఉంచుతూ, వారు సూచించిన అభ్యర్థులనే నాయకత్వ స్థానాల్లోకి తీసుకురావడం విశేషం. దళిత సామాజిక వర్గానికి చెందిన పల్లి భీమారావు కుటుంబం ఈ విశ్వాసానికి కేంద్రబిందువుగా మారింది.

**'గ్రామ రాజకీయాలపై సుదీర్ఘ స్థానం'**
పల్లి భీమారావు వరుసగా సర్పంచ్‌గా ఎన్నికవుతూ గ్రామ పాలనలో తన ముద్రను వేయగా, రిజర్వేషన్ మార్పుల సమయంలో కూడా ఆయన కుటుంబం సూచించిన వారే సర్పంచ్ స్థానాన్ని అధిరోహించడం ఈ కుటుంబ ప్రభావాన్ని స్పష్టం చేస్తోంది. ఈ స్థాయి ఆధిపత్యం సాధించడం గ్రామ రాజకీయాల్లో అరుదైన అంశంగా విశ్లేషకులు భావిస్తున్నారు.
ఈ విజయాల వెనుక పల్లి ఏసు నిర్వహించిన వ్యూహాత్మక నాయకత్వం ముఖ్య కారణంగా గుర్తించబడుతోంది. ప్రజలతో నేరుగా మమేకమై, సమస్యల పరిష్కారంలో చురుకైన పాత్ర పోషించడం ద్వారా ఈ కుటుంబం గ్రామ ప్రజల నమ్మకాన్ని గెలుచుకుంది.

**'ఎమ్మెల్యే మద్దతు -- రాజకీయంగా బలోపేతం'**
కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఈ కుటుంబానికి బలమైన మద్దతుగా నిలుస్తున్నారు. ప్రజల విశ్వాసాన్ని గుర్తించిన ఆయన, పల్లి భీమారావు సతీమణి పల్లి మంగాదేవిని మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియమించడం ద్వారా రాజకీయంగా మరింత గౌరవాన్ని కల్పించారు. ఈ నియామకం దళిత వర్గాల్లో ఆనందాన్ని నింపింది.మంగళవారం జరిగిన ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. వేలాది మంది పార్టీ శ్రేణులు, కార్యకర్తలు పాల్గొనడం ఈ కుటుంబానికి ఉన్న ప్రజాదరణను ప్రతిబింబించింది.



**'స్వర్ణ గ్రామంగా ఎంపికైన వానపల్లి'**
ఎమ్మెల్యేకు ఉన్న అధికారాన్ని వినియోగించి, ఏ గ్రామాన్నైనా స్వర్ణ గ్రామంగా ఎంపిక చేసుకునే అవకాశమున్నప్పటికీ, వానపల్లిని ఎంపిక చేయడం రాజకీయంగా ప్రాముఖ్యత సంతరించుకుంది. ముఖ్యమంత్రిని గ్రామానికి తీసుకురావడం ద్వారా పల్లి భీమారావు నాయకత్వానికి ప్రత్యేక గుర్తింపు లభించింది.ఇక మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని ఎస్సీ వర్గానికి రెండుసార్లు కేటాయించడం ద్వారా దళిత సాధికారతకు బండారు సత్యానందరావు ప్రాధాన్యం ఇచ్చారని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

**విశ్లేషణ -- నాయకత్వానికి ప్రజా మద్దతు**
వానపల్లి ఉదాహరణ ఒక కీలక రాజకీయ సందేశాన్ని ఇస్తోంది. సమర్థవంతమైన నాయకత్వం, ప్రజల సమస్యలపై స్పందన, నమ్మకాన్ని నిలబెట్టుకోవడం వంటి అంశాలు ఉంటే ప్రజలు నిరంతరం అదే నాయకత్వాన్ని కొనసాగిస్తారనే విషయం స్పష్టమవుతోంది.అలాగే, స్థానిక నాయకత్వాన్ని గుర్తించి ప్రోత్సహించే రాజకీయ నాయకులు ఉన్నప్పుడు గ్రామ అభివృద్ధి వేగవంతమవుతుందని ఈ పరిణామాలు సూచిస్తున్నాయి. వానపల్లి గ్రామం, దళిత నాయకత్వం బలపడిన ఒక నమూనాగా నిలుస్తూ, గ్రామ రాజకీయాల్లో విశ్వాసం ఎంత ప్రభావవంతంగా ఉంటుందో చాటి చెబుతోంది.

## అమరావతి నిర్మాణానికి మార్గం సుగమం -- కొత్తపేటలో సంజీవ్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ






**కొత్తపేట, పెన్ పవర్, ఏప్రిల్2;**
ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్ట సవరణ బిల్లు లోక్‌సభ, రాజ్యసభల్లో ఆమోదం పొందడంతో అమరావతి శాశ్వత రాజధానిగా అభివృద్ధి చెందేందుకు మార్గం సుగమమైందని తెలుగుదేశం పార్టీ యువ నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురువారం కొత్తపేటలో టీడీపీ యువ నాయకుడు బండారు సంజీవ్ ఆధ్వర్యంలో కూటమి నాయకులు గురువారం భారీ ర్యాలీ నిర్వహించారు.ముందుగా జాతిపిత మహాత్మాగాంధీ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, తెలుగు ఆత్మగౌరవ ప్రతీక ఎన్టీఆర్, దొమ్మేటి వెంకటరెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కొత్తపేట బస్టాండ్ సెంటర్ నుంచి కమ్మిరెడ్డిపాలెం వరకు ర్యాలీ కొనసాగింది.ఈ సందర్భంగా సంజీవ్ మాట్లాడుతూ, గతంలో అమరావతి నిర్మాణానికి అడ్డంకులు సృష్టించారని విమర్శించారు.అయితే ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం సహా దేశవ్యాప్తంగా అన్ని రాజకీయ పార్టీలు మద్దతు తెలపడంతో ఇక నగర నిర్మాణానికి ఎలాంటి అడ్డంకులు లేవని అన్నారు.ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో అమరావతి సమున్నతంగా అభివృద్ధి చెందుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ అభివృద్ధితో యువతకు విస్తృత ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు.

## ఆలమూరు అడిషనల్ ఎస్సైగా సూర్యచంద్రరావు



**ఆలమూరు, పెన్ పవర్, ఏప్రిల్ 02;**ఆలమూరు పోలిస్ స్టేషన్ అడిషనల్ ఎస్సైగా దామిశెట్టి సూర్యచంద్రరావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన సుదీర్ఘ కాలం పాటు ఆలమూరులో ఏఎస్ఐగా పనిచేసి పదోన్నతి పై పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం ఎస్సైగా బదిలీ అయ్యారు. పశ్చిమగోదావరి నుంచి కోనసీమ జిల్లాకు కేటాయించడంతో సూర్యచంద్రరావును ఆలమూరు అడిషనల్ ఎస్సైగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయడంతో ఈమేరకు బాధ్యతలు స్వీకరించారు. ఆలమూరు అడిషనల్ ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన సూర్యచంద్రరావును రావులపాలెం రూరల్ సిఐ సిహెచ్ విద్యాసాగర్, ఆలమూరు ఎస్సై జి నరేష్ తో పాటు పలువురు సిబ్బంది అభినందించారు.

# అమరావతి గెలిచింది

## ఆంధ్రుల ఆత్మగౌరవం నిలిచింది

### -టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి గంధం పల్లంరాజు హర్షం

**అమలాపురం/అంబాజీపేట, పెన్ పవర్, ఏప్రిల్ 2:** అమరావతి అనేది కేవలం ఒక ప్రాంతం కాదు, ఐదు కోట్ల ఆంధ్రుల ఆత్మగౌరవం. ఈ రోజుతో రాజధానిపై ఉన్న అన్ని అడ్డంకులు తొలగిపోయాయని ఆంధ్రప్రదేశ్ ఏకైక రాజధానిగా అమరావతిని గుర్తిస్తూ భారత పార్లమెంటు చట్టం చేయడం చారిత్రాత్మకమని తెలుగుదేశం పార్టీ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రధాన కార్యదర్శి గంధం పల్లంరాజు కొనియాడారు. రాజధానిగా అమరావతికి చట్టబద్ధత లభించిన ఈ శుభ సందర్భంలో ఆయన ఆంధ్ర ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. మహిళల పోరాటానికి దక్కిన విజయంఅని అన్నారు. ?రాజధానిని అడ్డుకోవాలని అనేక కుతంత్రాలు జరిగినప్పటికీ, 1,631 రోజుల పాటు మొక్కవోని దీక్షతో, అచంచలంగా పోరాటం చేసిన అమరావతి మహిళామణులకు ఈ గొప్ప విజయాన్ని అంకితం చేస్తున్నట్లు గంధం పల్లంరాజు పేర్కొన్నారు. వారి త్యాగం, పట్టుదలే నేడు ఈ విజయానికి బలమైన పునాదిగా నిలిచాయని కొనియాడారు.
?ఆంధ్రుల భవిష్యత్తు కోసం అలుపెరగని కృషి చేసిన నాయకత్వానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు
? రాజధాని అంశంపై నమ్మకంతో నిలబడి, పార్లమెంటులో చట్టబద్ధం చేయడంలో కీలక పాత్ర పోషించిన ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు, ప్రదాన మంత్రి ?నరేంద్ర మోదీ ఎన్డీఏ ప్రభుత్వం ద్వారా ఆంధ్రుల ఆకాంక్షను నెరవేర్చిరాని కొనియాడారు.



ఉప ముఖ్యమంత్రి ?పవన్ కల్యాణ్, నారా లోకేష్ ప్రజా పక్షాన నిలబడి ఈ పోరాటంలో మద్దతుగా నిలిచారన్నారు. ?అమరావతిని శాశ్వత రాజధానిగా గుర్తిస్తూ చట్టం చేసిన పార్లమెంటు సభ్యులకు, రాజ్యసభ సభ్యులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# అభివృద్ధిలో అగ్రగామి పినపళ్ల

**రూ 1.08 కోట్ల అభివృద్ధి పనులు ప్రారంభం**

**సర్పంచ్ సుభాష్ కృషి అభినందనీయం**

**కొత్తపేట ఎమ్మెల్యే బండారు వ్యాఖ్య**





**ఆలమూరు, పెన్ పవర్, ఏప్రిల్ 02;** రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలోని ఆలమూరు మండలంలోనున్న పినపళ్లను అన్ని రకాలుగా అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపిన ఆగ్రామ సర్పంచ్ సంగిత సుభాష్ కృషి అభినందనీయమని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. గ్రామంలో 1.08 కోట్ల వ్యయంతో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలను గురువారం ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ సుభాష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే బండారు, జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ పాల్గొని ప్రసంగించారు. జిల్లాలో ఎవ్వరికీ సాధ్యం కాని విధంగా తెలంగాణ రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్యకు చెందిన ఎంపీ నిధుల నుంచి రూ.30 లక్షలు మంజూరు చేయించుకుని దీర్ఘ కాలంగా అపరిష్కృతంగా నున్న మల్టీపర్పస్ కమ్యూనిటీ హాలు పనులు పూర్తి చేసుకున్న ఘనత సర్పంచ్ సుభాష్ కు దక్కుతుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన అనతికాలంలోనే జలజీవన్ మిషన్ పథకానికి సంబంధించి రూ 46.20 లక్షల వ్యయంతో నిర్మించిన వాటర్ ట్యాంక్, పైపులైన్ నిర్మాణం, రూ 36 లక్షల వ్యయంతో నిర్మించిన ఆయుష్మాన్ వెల్నెస్ సెంటర్ ను ప్రారంభించడం ఆనందంగా ఉందని ఎమ్మెల్యే బండారు సోదరులు అన్నారు. అలాగే గ్రామాభివృద్ధికి ఎల్లప్పుడు తగిన తోడ్పాటును అందిస్తానని గ్రామస్తులకు ఎమ్మెల్యే బండారు హామీ ఇచ్చారు.

**సర్పంచ్ సుభాష్ కు ఘన సత్కారం**

గత ఐదేళ్ల కాలంలో అహర్నిశలు శ్రమించి గ్రామ రూపురేఖలు మార్చి గ్రామాభివృద్ధికి విశేష కృషి చేసిన గ్రామ సర్పంచ్ సుభాష్ కు ఘన సత్కారం జరిగింది. కూటమి నేతల ఆధ్వర్యంలో గ్రామస్తుల సమక్షంలో ఎమ్మెల్యే బండారు, జనసేన నేత శ్రీనివాస్ తదితరులు సర్పంచ్ సుభాష్, ఉప సర్పంచ్ యనమదల రాణిని పూలమాలలు వేసి శాలువా కప్పి మెమోంటోను బహుకరించి ఘనంగా సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు ఈదల సత్తిబాబు, ఏఎంసీ మాజీ చైర్మన్ వక్కపట్ల లక్ష్మణరావు, ఎంపీటీసీ పెదిరెడ్డి పట్టాభి, సంగిత గంగరాజు (పెదబాబు), కొత్తూరి సాయి రామకృష్ణ, దొడ్డా సుబ్బారావు, నామాల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# ఏలేరు రిజర్వాయర్ ముంపు మిగులు భూములను పేదలకు ఇవ్వాలి.





**తిమ్మరాజు చెరువు వద్ద ఏలేరు ఎడమ కాలువకు రక్షణ గోడ నిర్మించాలి.**

**ఏలేశ్వరం, పెన్ పవర్, ఏప్రిల్ 2:** ఏలేరు రిజర్వాయర్ ముంపు మిగులు భూములు పేదలకు పంచాలని సిపిఐ (ఎంఎల్) వినోద్ మిశ్రా ఆర్గనైజింగ్ కమిటీ కార్యదర్శి కోసిరెడ్డి గణేశ్వరరావు డిమాండ్ చేశారు. మండల పరిధి జె. అన్నవరం గ్రామంలో సిపిఐ ఎంఎల్ మండల కమిటీ కార్యదర్శి గండేటి పెద్ద నాగమణి అధ్యక్షతన సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సమావేశంలో మండలంలో మర్రి వీడు, జె అన్నవరం, పరిమితడక, కంబాలపాలెం తదితర గ్రామాలలో నెలకొన్న సమస్యలపై కమిటీలో చర్చించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిపిఐ (ఎంఎల్) వినోద్ మిశ్రా ఆర్గనైజింగ్ కమిటీ కార్యదర్శి కోసిరెడ్డి గణేశ్వరరావు మాట్లాడుతూ మర్రి వీడు, జె అన్నవరం లలో ఏలేరు ప్రాజెక్ట్ మిగులు భూములు పోరాటం ద్వారా సాధించుకుని 20 సంవత్సరాల క్రితం పంపిణీ చేయడం జరిగిందన్నారు. పేదలు సాగు చేసు కుంటున్నా కొంతమేర భూములను నయానో భయానో గ్రామ పెత్తందార్ల చేతుల్లోకి పోతున్నాయని అన్నారు. స్థానిక టిడిపి నాయకుడు ఎమ్మెల్యే పేరు చెప్పి బెదిరిస్తూ భూములను ఆక్రమించు కుంటున్నాడని, దళిత పేదల భూములు లాక్కొని యంత్రాలతో కార్పొరేట్ వ్యవసాయాన్ని చేస్తున్నాడని గణేష్ ఆరోపించారు.

ఏలేరు ఎడమ కాలువకు రక్షణ గోడలేక తిమ్మరాజు వద్ద ఏలేశ్వరం నుంచి సి. రాయవరం వైపు ప్రధాన రహదారిపై అనేక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. వాహనదారులు కాలువ , రహదారిని సరిగా గుర్తించలేని స్థితిలో బ్రిడ్జ్ వద్ద పరిస్థితి నెలకొని ఉందని ఈ కారణంగానే అనేకమంది వాహనదారులు కాలువల పడే కొట్టుకుపోయి ప్రాణాలు కోల్పోయిన దుర్ఘటనలు అనేకం జరిగాయి అన్నారు. వైజాగ్ త్రాగునీరు పరిశ్రమల నిర్వహణకు ఏలేరు నీటిని తరలించుకుపోతున్న విస్కో సంస్థకు గాని, ప్రాజెక్ట్ అధికారులకు గాని గట్లను పటిష్టం చేయడంలో, రక్షణ గోడలను ఏర్పాటు చేయడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని గణేష్ ఆరోపించారు. సమస్య తీవ్రతను గుర్తించి అధికారులు ఏలేరు ఎడమ కాలువకు బ్రిడ్జ్ వద్ద రక్షణ గోడ నిర్మించాలని, ఏలేరు మిగులు భూములను పేదలకు పంపిణీ చేసేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని, లేనిపక్షంలో ప్రజా ఉద్యమం చేపడుతామని హెచ్చరించారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే అమలు చేస్తామన్న వ్యవసాయ కూలీల ప్రమాద భీమాను ఇప్పటివరకు అమలు చేయకపోవడం ఆక్షేపనీయమన్నారు. మండలంలో వంట





గ్యాస్ సమస్య నానాటికి పెరిగిపోతుందని ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని మండల కమిటీ లో చర్చకు వచ్చింది. ఈ విషయమై ప్రభుత్వ అధికారులు బ్లాక్ మార్కెటీలను నిరోధించి ప్రజలకు సవ్యంగా వంట గ్యాస్ అందేలా చర్యలు తీసుకోవలసిన అవసరం ఉందన్నారు. అనంతరం గ్రామంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మండల కమిటీ సహాయ కార్యదర్శి కందుల కృపా ప్రసాద్, గిరిజన సంఘం నాయకులు సోమల కుశల, నాగులపల్లి అర్జునుడు, పాక లోవబాబు, వల్లి కొండలరావు , గుమ్మడి పాదాలమ్మ, మిరప లక్ష్మి , కార్యకర్తలు పాల్గొన్నారు.

## బళ్ళ హాన్స్ శేఖర్ బాబు మాస్టర్ కు ఘన సన్మానం.



**ఏలేశ్వరం, పెన్ పవర్, ఏప్రిల్ 2:** బళ్ళ హాన్స్ శేఖర్ బాబు మాస్టర్ కు వైయస్సార్ కాంగ్రెస్ ఎస్సీ సెల్ నాయకుల ఆధ్వర్యంలో గురువారం ఘన సన్మానం చేశారు. స్థానిక కిలపర్తి లేఔట లో శేఖర్ బాబు స్వగృహంలో వైయస్సార్సీపి ఎస్సీ సెల్ నాయకులు శేఖర్ బాబు దంపతులకు పుష్పగుచ్చాలిచ్చి అభినందించారు. ప్రభుత్వ పాఠశాలలో శేఖర్ బాబు తెలుగు ఉపాధ్యాయుడిగా ఉత్తమ సేవలు అందించి మార్చి 31న ఏపీ హెచ్ స్ రాజవొమ్మంగిలో పనిచేస్తూ పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా శేఖర్ బాబు, శిరోమణి దంపతులను అభినందించి పూలమాలలు వేసి, దుస్సాలుతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వైసీపీ ఏలేశ్వరం పట్టణ ఉపాధ్యక్షుడు పేకల జాన్ మాట్లాడుతూ 1986 నుంచి 2026 మార్చి వరకు మచ్చలేని ఉపాధ్యాయుడిగా సహ ఉపాధ్యాయుల, విద్యార్థుల మనలను పొందిన ఉత్తమ ఉపాధ్యాయుడన్నారు. మైదాన ప్రాంతాల్లో పనిచేసే అవకాశం ఉన్నప్పటికీ శేఖర్ బాబు కేవలం గిరిజన ప్రాంత విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన కరువైన పరిస్థితుల్లో గిరిజనుల్లో చైతన్యాన్ని, విద్యా కుసుమాలను వికసింపచేయాలనే ధ్యేయం తో కనీస వసతులు లేని కాలంలో మన్యప్రాంతం పనిచేశారంటే శేఖర్ బాబు ఉన్నత విలువలు గల ఉపాధ్యాయుడి గా చెప్పడానికి ఇంతకంటే మరో గొప్ప నిదర్శనం ఏముంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి ఎస్సి సెల్ జిల్లా కార్యదర్శి రాచర్ల రమేష్, గునుపూడి కొండబాబు, పట్టా సుబ్బారావు, జి జాన్ బాబు, ఏబీవీ ప్రసాద్, సిహెచ్ చిన్ని తదితరులు పాల్గొన్నారు.

# మంజేరులో అభినందన సభ - ఐదేళ్ల అభివృద్ధిపై ప్రశంసలు



**కాజులూరు, పెన్ పవర్,ఏప్రిల్ 02:** కాజులూరు మండలంలోని మంజేరు గ్రామంలో గ్రామాభివృద్ధికి సర్పంచ్ గుంటూరి అప్పారావు ఐదేళ్లుగా చేసిన సేవలకు గుర్తింపుగా గురువారం గ్రామపంచాయతీ కార్యాలయంలో అభినందన సభ నిర్వహించారు. సర్పంచ్ గుంటూరి అప్పారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.పంచాయతీ సెక్రటరీ ఎస్.శ్రీనివాస్ సమక్షంలో నిర్వహించిన ఈ సభలో గత ఐదేళ్లలో గ్రామంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను గ్రామస్తులు ప్రశంసించారు.మౌలిక వసతుల మెరుగుదల,డ్రైనేజీ నిర్మాణం, పారిశుధ్యం,తాగునీటి సదుపాయాల కల్పన వంటి అంశాల్లో సాధించిన పురోగతిని ప్రత్యేకంగా ప్రస్తావించారు.ఈ సందర్భంగా సర్పంచ్ అప్పారావును సచివాలయం సిబ్బంది,వార్డు సభ్యులు,గ్రామ ప్రజలు పూలమాలలతో ఘనంగా సత్కరించారు.తన పదవీకాలంలో సహకరించిన వార్డు సభ్యులు,అధికారులు,గ్రామ ప్రజలందరికీ సర్పంచ్ అప్పారావు కృతజ్ఞతలు తెలిపారు.గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం అత్యంత ముఖ్యమని,అందరూ కలిసి పనిచేస్తేనే గ్రామం మరింత అభివృద్ధి సాధిస్తుందని ఆయన పేర్కొన్నారు.భవిష్యత్తులో కూడా ఇదే సహకారం కొనసాగించాలని గ్రామస్తులను కోరారు.ఈ కార్యక్రమంలో పుణ్యమంతుల వెంకటేశ్వరరావు, పుణ్యమంతుల శివాజీ,గండి బాబ్జీ, రాఘవ లోవ ప్రసాద్, కోరుకొండ ప్రసాద్, గుంటూరి ప్రసాదరావు,దోణం గణేష్, దోణం వెంకటరమణ,వినకోటి ప్రసాద్, కోరుకొండ వెంకటరమణ,సచివాలయ సిబ్బంది,వీఆర్వో మరియు పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి మాతకు పున్నమి హారతి



**ఆలమూరు, పెన్ పవర్, ఏప్రిల్ 02;** మండలంలోని జొన్నాడలోనున్న అఖండ గౌతమీ గోదావరి తీరంలో గౌతమీ గోదావరి మాతకు అఖండ పున్నమి హారతి జరిగింది. శ్రీపరాభవ నామ సంవత్సర చైత్ర శుద్ధ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం రాత్రి ప్రముఖ వేద పండితులు ద్విభాష్యం రవికృష్ణ శర్మ ఆధ్వర్యంలో మహిళ భక్త బృంద సభ్యులు శాస్త్రోక్తంగా ఈపున్నమి హారతిని చేపట్టారు. వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య మహిళలు స్థానిక శ్రీశ్రీదేవి, భూదేవి సమేత జనార్ధనస్వామి ఆలయం నుంచి ఊరేగింపుగా బయలుదేరి గౌతమీ తీరానికి చేరుకుని గోదావరి మాతకు అఖండ పున్నమి హారతిని ఇచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా శ్రీజనార్ధన భజన మండలి సభ్యుల బృందం గ్రామంలోని వివిధ ఆలయాల్లో విష్ణు, లలిత సహస్రనామాలు, కనకధార, అష్టోత్తరం, వేద పారాయణం పఠించారు.

## ధర్మవరం పంచాయతీ పాలకవర్గ సభ్యులు సేవలు అభినందనీయం.

-ప్రత్తిపాడు వైసిపి నాయకులు ముదునూరి మురళీకృష్ణంరాజు.



**కిర్లంపూడి/ప్రత్తిపాడు,పెన్ పవర్,ఏప్రియల్ 02:** ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామపంచాయతీలో గత ఐదు సంవత్సరాలుగా గ్రామాభివృద్ధికి పాలకవర్గ సభ్యులు అందించిన సేవలు అభినందనీయమని ప్రత్తిపాడు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,నరసాపురం పార్లమెంట్ నియోజకవర్గం పరిశీలకులు,ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణంరాజు అన్నారు. ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామంలో గతఐదు సంవత్సరాలుగా సేవలందించి పదవీ కాలం పూర్తయిన సందర్భంగా గ్రామ సర్పంచ్ బెంతుకుర్తి సుశీల అబ్బాయి, ఉప సర్పంచ్ బొల్లు సీతారామరాజు తోపాటు 15 మంది పాలకవర్గ సభ్యులను మురళీకృష్ణంరాజు గజమాలతో,సాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మురళీకృష్ణంరాజు మాట్లాడుతూ సర్పంచ్ బెంతుకుర్తి సుశీల అబ్బాయి,ఉప సర్పంచ్ బొల్లు సీతారామరాజుతోపాటు పాలకవర్గ సభ్యులు ధర్మవరం గ్రామాభివృద్ధికి తమ వంతు కృషి చేయడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు ఎంపీపీ గోళ్ళ కాంతి సుధాకర్, ప్రత్తిపాడు ఎంపీటీసీ సేంద్రిపు భాస్కర్ రావు,జువ్వల దొరబాబు,బొల్లు నాగేశ్వరరావు,మాజీ వైస్ సర్పంచ్ జువ్వల సత్యనారాయణ,పోకనాటి శేషయ్య ,గోనగల అజయ్ ,కుప్పిన శ్రీను ,గదులు శివ,దాడి పుత్రయ్య ,కొప్పిశెట్టి గంగబాబు,యాళ్ల ఏసు,కడారి వీరన్న ,కడారివీరబాబు (గొంగూళి),సిద్ధ అప్పలరాజు ,తిమ్మిశెట్టి రాజా,ప్రత్తిపాడు 10 వార్డ్ నెంబర్ తాళ్లపూడి బుజ్జి ,గంగబాబు,పలువురు వైస్సార్సీపీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు

## చేదువాడ బ్రిడ్జి వద్ద ప్రమాదకర పరిస్థితులు - సలాది వీరబాబు



**కాజులూరు, పెన్ పవర్, ఏప్రిల్ 2::**“మన ఊరు -- మన జెండా” కార్యక్రమంలో భాగంగా కాజులూరు మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించిన జిల్లా ప్రధాన కార్యదర్శి సలాది వీరబాబు, మండల అధ్యక్షుడు పుణ్యమంతుల శివాజీ మరియు బృందంతో కలిసి స్థానిక సమస్యలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండలంలోని అన్ని గ్రామాల్లో భారతీయ జనతా పార్టీ బలపరిచే దిశగా కార్యాచరణ రూపొందించామని తెలిపారు.పర్యటనలో భాగంగా చేదువాడ గ్రామ సమీపంలోని బ్రిడ్జిని పరిశీలించిన వీరబాబు, అక్కడ ఉన్న రహదారి పరిస్థితులపై ఆందోళన వ్యక్తం చేశారు. బ్రిడ్జి వద్ద సింగిల్ రోడ్డు ఎత్తుగా ఉండటం వల్ల ఉండూరు వైపు, మంజేరు వైపు వెళ్లే వాహనాలకు సరైన అప్రోచ్ లేకపోవడం గమనించారు. ఈ పరిస్థితి వల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు అధికంగా ఉన్నాయని తెలిపారు. అందువల్ల సంబంధిత అధికారులు వెంటనే స్పందించి, బ్రిడ్జి అప్రోచ్ పనులను త్వరితగతిన పూర్తి చేసి, ప్రజలకు మరియు వాహనదారులకు సురక్షిత రవాణా సౌకర్యం కల్పించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి వాసంశెట్టి రామకృష్ణ, నిర్మణ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బోలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి.

-ప్రత్తిపాడు వైసిపి ఇంచార్జ్ ముద్రగడ గిరిబాబు.



**కిర్లంపూడి,పెన్ పవర్, ఏప్రియల్ 02:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయడమే కాకుండా, రానున్న ఎన్నికల్లో వైసిపి విజయానికి ప్రతి ఒక్కరూ అంకుటితో దీక్షతో పనిచేయాలని ప్రత్తిపాడు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముద్రగడ గిరిబాబు పిలుపునిచ్చారు.గురువారం శంఖవరం మండలం వజ్రకూటం గ్రామానికి చెందిన సుమారు 30 మంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు, మండల కేంద్రమైన కిర్లంపూడి ముద్రగడ నివాసంలో ప్రత్తిపాడు నియోజకవర్గం వైసిపి ఇంచార్జ్ ముద్రగడ గిరిబాబును మర్యాదపూర్వకంగా కలిశారు.?ఈ సందర్భంగా నియోజకవర్గంలోని తాజా రాజకీయ పరిణామాలు మరియు పార్టీ బలోపేతంపై ముద్రగడ గిరిబాబు కార్యకర్తలతో సుదీర్ఘంగా చర్చించారు. నియోజకవర్గ అభివృద్ధికి, పార్టీ గెలుపునకు అహర్నిశలు కృషి చేస్తామని ఈ సందర్భంగా వజ్రకూటం వైసిపి నాయకులు,కార్యకర్తలు ఉత్సాహంగా ప్రకటించారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at Flat No F2, Nihar towers, Srinagar, kakinada, kakinada District-533003
Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2017/73154 , editorpenpower@gmail.com

# అమరావతి బిల్లుకు ఆమోదం రాష్ట్ర భవిష్యత్తుకు శుభపరిణామం

## అంబాజీపేట లో కూటమి నాయకులు సంబరాలు

**అంబాజీపేట, పెన్ పవర్, ఏప్రిల్ 2;** ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలపడంతో కూటమి నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు గూడాల ఫణి, రవణం రాము ఆధ్వర్యంలో భవిష్యత్తుకు ఇది శుభపరిణామమని ఆయన పేర్కొన్నారు. అమరావతిని రాష్ట్రానికి ఏకైక, శాశ్వత రాజధానిగా గుర్తించే ప్రక్రియ మరింత బలపడిందని, ఈ నిర్ణయం ద్వారా పెట్టుబడులు, అభివృద్ధి, ఉద్యోగావకాశాలు పెరుగుతాయని తెలిపారు.

అమరావతి రాజధాని అంశంపై ఎన్నో ఏళ్లుగా కొనసాగుతున్న అనిశ్చితికి ఈ బిల్లు ముగింపు పలికిందన్నారు. రాష్ట్ర అభివృద్ధికి ఇది కీలక అడుగు అని పేర్కొన్నారు. రైతులు, ప్రజలు, పెట్టుబడిదారుల్లో విశ్వాసం పెరుగుతుందని, దీర్ఘకాలిక ప్రయోజనాలు రాష్ట్రానికి చేకూరుతాయని అభిప్రాయపడ్డారు.

2019–24 మధ్య వైసీపీ ప్రభుత్వం మూడు రాజధానుల పేరుతో కాలయాపన చేసి రాష్ట్ర అభివృద్ధిని దెబ్బతీసిందని, పెట్టుబడులు వెనక్కి వెళ్లే పరిస్థితి తీసుకొచ్చిందని కూటమి నాయకులు విమర్శించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిసి కార్పొరేషన్ డైరెక్టర్ బొంరు పెదబాబు, ద

రాష్ట్ర నీటిపారుదల శాఖ డైరెక్టర్ శిరిగినీడి వెంకటేశ్వరరావు, పి.గన్నవరం నియోజకవర్గ టిడిపి కోకన్వీనర్ దాసరి వివి సత్యనారాయణ, మైపాల తాతాజీ, దొమ్మేటి సాయకృష్ణ, కొర్లాటి ఢిల్లీ, దొమ్మేటి రామారావు, పేరాబత్తుల వెంక, కత్తుల బాబులు, దొమ్మేటి బాబూప్రసాద్, నేదునూరి కళ్యాణ్, వంగా చిన్నా, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పొ. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# సర్పంచ్ మృతి

**గండేపల్లి,పెన్ పవర్, ఏప్రిల్, 2**



గండేపల్లి మండలం పి, నాయకంపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ మలిరెడ్డి అన్నపూర్ణ గురువారం మృతి చెందారు. వారు తనయుడు మలిరెడ్డి పాపారావు తెలిపిన వివరాల ప్రకారం ఇటీవల అనారోగ్యంతో బాధపడుతున్న తన తల్లిని మెరుగైన వైద్యం నిమిత్తం రాజమండ్రి ప్రైవేట్ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. గురువారం చికిత్స పొందుతూ ఆమె మరణించింది అన్నారు. ఆమె మరణానికి చింతిస్తూ మండలంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# ప్రభుత్వం ఆదేశించిన పనులను సకాలంలో పూర్తి చేయాలి

### పన్నుల వసూళ్లలో సిబ్బంది కృషికి అభినందనలు

### కమిషనర్ టీవీ రంగారావు



**మండపేట. పెన్ పవర్. ఏప్రిల్ 2 :**మున్సిపల్ పరిధిలో ప్రభుత్వం ఆదేశించిన పనులను సకాలంలో పూర్తిచేయాలని మున్సిపల్ కమిషనర్ టీవీ రంగారావు తెలిపారు. మున్సిపల్ కార్యాలయంలో గురువారం ఆయన వివిధ విభాగాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రెవెన్యూ, శానిటేషన్, ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, మెప్మా, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఆదేశించిన పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. 2025–26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన పన్నుల వసూళ్లలో సిబ్బంది కృషిని అభినందించారు. అలాగే ఏప్రిల్ 5 నుండి ప్రారంభమయ్యే స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమాలు, జనగణన తొలి విడత సర్వే, మున్సిపల్ ఎన్నికల పనులు, అఖండ గోదావరి పుష్కరాలకు సంబంధించిన ఏర్పాట్లను సమయానికి పూర్తి చేయాలని ఆదేశించారు. వచ్చే ఏడాది జూన్ వరకు కృషి చేస్తే రాష్ట్ర స్థాయిలో మంచి గుర్తింపు పొందవచ్చని ఆయన అన్నారు. టిడ్కో గృహాల విషయంలో ప్రతి శుక్రవారం జరుగుతున్న సమీక్షల మేరకు లబ్ధిదారులు గృహాలలో నివసించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదే విధంగా మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీ ఆదేశాల మేరకు 9 సంవత్సరాలకు పైగా బకాయిలుగా ఉన్న ఆస్తి పన్నులను తప్పనిసరిగా వసూలు చేయాలని, నిర్లక్ష్యం చేస్తే సంబంధిత సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో డిఈ కె శ్రీనివాస్, మేనేజర్లు వి. శ్రీనివాసరావు, డి.ఆర్.ఆర్.యస్. శ్రీనివాస్, ఆర్వో ఎం రవి, టీపీవో రమ్య, ఇన్ చార్జి శానిటరీ ఇన్స్పెక్టర్ ముత్యాల సత్తిరాజు, ఏఈలు డి పవన్ కుమార్, ఆర్ అనూష లక్ష్మి, మెప్మా సీఎంఎం పెండ్యాల సుజాత, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కుటుంబ సమేతంగా తిరుమల శ్రీవారిని దర్శించిన ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు



**మండపేట. పెన్ పవర్. ఏప్రిల్ 2 :** కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని రాష్ట్ర సభార్డినేట్ కమిటీ చైర్మన్, ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. గురువారం శ్రీవారిని దర్శించుకున్న ఆయన ప్రత్యేక సేవల్లో పాల్గొన్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రపంచంలో నెలకొన్న యుద్ధ వాతావరణం త్వరగా ముగిసి ప్రజలు శాంతి, సుఖసంతోషాలతో జీవించాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. ప్రస్తుత అంతర్జాతీయ ఉద్రిక్తతలు తగ్గి ప్రపంచానికి శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. హైందవ సంప్రదాయాల ప్రకారం కుటుంబ సభ్యులతో కలిసి తిరుమలకు వచ్చినట్లు, తన కుమారుడు తోట పృథ్వీరాజ్ కుమార్తెకు తలనీలాలు సమర్పించే కార్యక్రమం నిర్వహించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆయన సతీమణి సూర్యకుమారి, కుమారుడు పృథ్వీరాజ్, కోడలు ప్రత్యూష, కుమార్తె కొట్టు శ్రీలక్ష్మి, కుటుంబ సభ్యులు సామినేని రవి, సామినేని రామ, సామినేని చీచు, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# అమరావతి గెలిచింది ఆంధ్రుల ఆత్మగౌరవం నిలిచింది

### అమరావతి చట్టబద్ధత బిల్లు ఆమోదం పై కూటమి నాయకులు, కార్యకర్తల సంబరాలు





**మండపేట. పెన్ పవర్.ఏప్రిల్ 2 :** పదేళ్ల సుదీర్ఘ నిరీక్షణకు తెరపడింది.. అంధకారపు విభజన గాయాలను మాన్పుతూ ఆంధ్రుల ఆశల రాజధాని అమరావతి నేడు అజరామరంగా నిలిచిందని కూటమి నాయకులు పేర్కొన్నారు. రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు ఆదేశాల మేరకు అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ పార్లమెంట్ లో సవరణ బిల్లు ఆమోదం పొందిన సందర్భంగా పట్టణంలో కూటమి నాయకులు, కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. టీడీపీ కార్యాలయం నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్ళి అక్కడ ఏర్పాటు చేసిన అఖండ జ్యోతిని వెలిగించి ప్రదర్శన చేశారు. ఆంధ్రుల రాజధాని అమరావతి అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఐదేళ్ల జగనాసుర అరాచక పాలనలో మన రాజధానిని మూడు ముక్కలు చేసి, అణిచివేతకు గురిచేసి, రాజధాని లేని రాష్ట్రంగా మనల్ని ప్రపంచం ముందు తలదించుకునేలా చేశారన్నారు. కానీ, ఎన్ని కుట్రలు పన్నినా, ఎన్ని అడ్డంకులు సృష్టించినా ధర్మమే గెలిచిందన్నారు. నేడు కూటమి ప్రభుత్వం కృషితో, చంద్రబాబు అకుంఠిత దీక్షతో అమరావతికి పార్లమెంట్ సాక్షిగా పూర్తిస్థాయి చట్టబద్ధత లభించడం మనందరి చారిత్రాత్మక విజయంగా పేర్కొన్నారు. ఈ విజయం వెనుక అమరావతి రైతుల వెలకట్టలేని త్యాగం ఉందన్నారు. ఎన్నో కష్టాలకు ఓర్చి, లాఠీ దెబ్బలను భరించి, అవమానాలను తట్టుకుని వారు చేసిన పోరాటం నేడు చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడిందన్నారు. అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేలా, నవ్యాంధ్ర గడ్డపై సర్వతోముఖాభివృద్ధికి మన రాజధాని వేదిక కాబోతోందని ఆనందం వ్యక్తం చేశారు. అమరావతికి చట్టబద్ధత కల్పిస్తుంటే పార్లమెంట్ నుంచి వాకౌట్ చేసిన వైసీపీ ని ప్రజలే బ్లాక్ అవుట్ చేస్తారని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటి శాఖ మంత్రి లోకేష్ లకు ఈ సంధర్భంగా ధన్యవాదాలు తెలిపారు ఆంధ్రుల ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన ప్రధాని మోదీ, ఈ బిల్లుకు మద్దతు తెలిపిన అన్ని రాజకీయ పార్టీలకు మండపేట నియోజకవర్గ ప్రజలు అందరీ తరుపున వారంతా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# అమరావతికి శాశ్వత రాజధాని హోదా

### బీజేపీ కన్వీనర్ సాయిరాం హర్షం

**మండపేట. పెన్ పవర్. ఏప్రిల్ 2 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన చట్టం 2014లో మార్పులు చేస్తూ అమరావతిని శాశ్వత రాజధానిగా గుర్తించే బిల్లుకు లోక్‌సభలో ఆమోదం లభించిన అనంతరం, నేడు రాజ్యసభలో కూడా ఆమోదం పొందిన సందర్భంగా మండపేట నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ కేవీవీ సాయిరాం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ సారథ్యంలో కేంద్ర ప్రభుత్వం అమరావతి నిర్మాణానికి అందించిన, అందిస్తున్న సహకారం ప్రశంసనీయమని పేర్కొన్నారు. అమరావతి అభివృద్ధి కోసం కేంద్రం తీసుకుంటున్న నిర్ణయాలు రాష్ట్ర అభివృద్ధికి కీలకంగా మారనున్నాయని తెలిపారు. కేంద్రం ఆమోదం తెలపడంతో రాష్ట్ర ప్రజలంతా హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారని



చెప్పారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజల తరపున, బీజేపీ తరపున కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# జగ్గంపేట మండల గ్రామపంచాయతీలకు ప్రత్యేక అధికారులు వీరే

**జగ్గంపేట, పెన్ పవర్, ఏప్రిల్ 2:** మండలంలోని గ్రామపంచాయతీల సర్పంచుల పదవీకాలం ఈనెల 2వ తేదీతో ముగిసింది. ఈ సందర్భంగా ఆయా గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారులను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని జగ్గంపేట ఎంపీడీవో ఏవీఎస్ చంద్రశేఖర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జగ్గంపేట, మల్లిసాల, మర్రిపాక, రాజపూడి గ్రామాలకు ప్రత్యేక అధికారిగా ఎంపీడీవో చంద్రశేఖర్, కాట్రావులపల్లి, కాండ్రేగుల, మామిడాడ గ్రామాలకు ప్రత్యేక అధికారిగా తహసీల్దార్ జేవిఆర్ రమేష్, గుర్రప్పాలెం, రామవరం, గోవిందపురం, మన్యంవారిపాలెం గ్రామాలకు డిప్యూటీ ఎంపీడీవో ఏవీవీఎస్ఎన్ మూర్తి, ఇర్రిపాక, జె.కొత్తూరు, నరేంద్రపట్నం గ్రామాలకు ప్రత్యేక అధికారిగా డిప్యూటీ ఎంపీడీవో(ఎస్.జి.ఎస్. డబ్ల్యూ) శ్రీనివాసరెడ్డి, వెంగయమ్మ పురం గ్రామానికి ఎంఈఓ ఆర్.స్వామి, గొల్లలగుంట గ్రామానికి ఎంఈఓ 2 సుబ్రహ్మణ్యేశ్వరరావు నియమితులయ్యారు. ఈ ప్రత్యేక అధికారులంతా శుక్రవారం బాధ్యతలు స్వీకరిస్తారు.

# ఆటిజం... అధిగమిద్దాం




**పెద్దాపురం, పెన్ పవర్, ఏప్రిల్ 2 :** జన్యుపరమైన కారణాలతో సాధారణ జీవితం గడపడానికి కష్టపడుతున్న పిల్లల యొక్క ఆరోగ్యం పట్ల తల్లిదండ్రులు తగిన శ్రద్ధ తీసుకోవాలని మహాత్మా గాంధీ మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు కె. పద్మశ్రీ అన్నారు. పెద్దాపురం పట్టణ పరిధిలోని స్థానిక మహాత్మా గాంధీ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించిన ప్రపంచ ఆటిజం అవగాహన దినోత్సవంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆటిజం బారినపడిన పిల్లలతో కేక్ కట్ చేయించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ నేటి సమాజంలో అనేక మంది పిల్లలు ఆటిజం సమస్యను ఎదుర్కొంటునని, దేశంలో ప్రతీ 68 మంది పిల్లల్లో ఒక్కరు ఆటిజంతో బాధపడుతున్నారని సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివింట్ ఆటిజం (సీడీసీ) నివేదికలు చెప్తున్నాయన్నారు. ఆటిజంపై అవగాహన లేని తల్లిదండ్రులు కొందరు ఉండగా, పిల్లలకు దానిని పెద్ద జబ్బుగా భావించే తల్లిదండ్రులు మరికొందరు ఉన్నారన్నారు. చిన్న పిల్లల్లో మెదడు ఎదుగుదల లోపంతో ఆటిజం వస్తుందని, వీరిలో చాలా మందికి తెలివితేటలు పూర్తిగా లేకపోవడం, పరస్పర సంభాషణలు సరిగ్గా లేకపోవడం, చెప్పాలనుకున్నది సరిగ్గా చెప్పకపోవడం, భావాలను వ్యక్తం చేయలేకపోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయని తెలిపారు. ఒకవేళ ఆటిజం లక్షణాలు బయటపడితే వైద్యుల సలహా మేరకు తగిన చికిత్స చేయించి జాగ్రత్తలు పాటించి పిల్లలను కాపాడుకోవచ్చని అన్నారు. భవిత కేంద్రంలో ఐదు ఆటిజం పిల్లలు శిక్షణ పొందుతున్నారని హెచ్ఎం తెలిపారు. ఈ కార్యక్రమంలో భవిత కేంద్రం ఉపాధ్యాయుడు బి. దుర్గాప్రసాద్ రెడ్డి, రవళి గారు, ఫిజియోథెరపిస్టు డాక్టర్ బి. అపర్ణ, తదితరులు పాల్గొన్నారు.

# కొండపల్లి అప్పారావుకు మురళీకృష్ణంరాజు పరామర్శ.



కిర్లంపూడి/ప్రత్తిపాడు, పెన్ పవర్,ఏప్రియల్ 02:శంఖవరం మండలం అన్నవరం గ్రామానికి చెందిన వైస్సార్సీపీ సీనియర్ నాయకులు కొండపల్లి అప్పారావు ప్రత్తిపాడు వైసిపి నాయకులు, నర్సాపురం పార్లమెంట్ నియోజకవర్గం పరిశీలకులు, ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణంరాజు గురువారం పరామర్శించారు.ఇటీవల కాలంలో కొండపల్లి అప్పారావుకు ఆరోగ్యం బాగాలేని కారణంగా రాజమహేంద్రవరంలో బొల్లినేని కిమ్స్ హాస్పిటల్ లో జాయిన్ చేశారు.విషయం తెలిసిన వెంటనే మురళీ కృష్ణంరాజు హాస్పిటల్ కి వెళ్లి కొండపల్లి అప్పారావును ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకోవడంమే కాకుండా, ధైర్యం చెప్పి మెరుగైన వైద్యం కోసం ఆసుపత్రి వైద్యులను సంప్రదించారు.అప్పారావు కుటుంబానికి అండగా ఉంటానని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో అన్నవరం ఎంపీటీసీ దడాల సతీష్ ,జువ్వల దొరబాబు,బొల్లు నాగేశ్వరరావు,ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

# పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు పలికిన చైర్మన్ గల్లా రాము





**గోకవరం పెన్ పవర్ ఏప్రియల్ 02:-** గత నెలలో ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు నేటితో ముగిశాయి ఈ సందర్భంగా భూపతిపాలెం రెసిడెన్షియల్ స్కూల్ తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ గల్లా రాము ( రామచంద్రరావు ) విద్యార్థులకు వీడ్కోలు పలికారు. గతంలో రంజాన్ పండుగ సందర్భంగా ప్రభుత్వం పరీక్షను వాయిదా వేశారు ఆ పదో తరగతి పరీక్ష నేడు నిర్వహించారు. ఈ సందర్భంగా భూపతిపాలెం రెసిడెన్షియల్ స్కూల్ వద్దకు వెళ్లి గోకవరం మండలంలోని వివిధ హైస్కూల్ నుండి జంబ్లింగ్ విధానంలో పలు పరీక్షలు రాయడానికి వచ్చిన విద్యార్థులతో భూపతిపాలెం స్కూల్ వద్ద తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ చైర్మన్ విద్యార్థులతో ముచ్చటించారు. భవిష్యత్తులో మంచి చదువులు చదువుకునే ఉన్నత స్థానాలకు ఎదిగి తల్లిదండ్రులకు చదువులు చెప్పిన గురువులకు మంచి పేరు తీసుకు రావాలని చదువు విషయంలో ఎలాంటి అవసరాలు ఉన్నా ఒక సోదరుల మీకెప్పుడూ నా వంతు సహకారం అందిస్తానని ప్రతి ఒక్క విద్యార్థి మంచి మార్కులతో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆయన విద్యార్థులను ఆశీర్వదించారు.

## యార్లగడ్డ పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన ఏజెన్సీ డీఈవో మల్లేశ్వరరావు



**వై రామవరం,పెన్ పవర్,ఏప్రిల్ 2:** యార్లగడ్డ పదవ తరగతి పబ్లిక్ పరీక్షా కేంద్రాన్ని ఏజెన్సీ డీఈఓ వై మల్లేశ్వరరావు గురువారం తనిఖీ చేశారు. ప్రశాంత వాతావరణంలో పదవ తరగతి పరీక్షలు జరుగుతున్నాయని ఏజెన్సీ డీఈవో మల్లేశ్వరరావు తెలిపారు.

గత నెల 16వ తేదీ నుండి ప్రారంభమైన పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు గురువారంతో ముగిశాయని, ప్రశాంత వాతావరణంలో ఏ విధమైన మాల్ ప్రాక్టీస్ లేకుండా జరిగాయి అన్నారు. గతంలో పోస్ట్ పోన్ అయిన ఇంగ్లీష్ పరీక్ష గురువారం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఆశ్రమ బాలికల పాఠశాల జడ్డంగి, సింగంపల్లి, హోసన్న పబ్లిక్ స్కూల్ వేటమామిడి పరీక్ష కేంద్రాలను తనిఖీ చేయడం జరిగిందని డీఈవో మల్లేశ్వరరావు తెలిపారు.

## భవన నిర్మాణాలకు అనుమతి తప్పనిసరి కమిషనర్ రాహుల్ మీనా



**రాజమహేంద్రవరం, పెన్ పవర్ ఏప్రిల్ 2**

నగరంలో జరిగే భవన నిర్మాణాలకు నగరపాలక సంస్థ నుంచి అనుమతి తప్పనిసరి అని కమిషనర్ రాహుల్ మీనా స్పష్టం చేశారు. గురువారం టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో ఆయన పర్యటించారు. గాదాలమ్మ నగర్, తారకరామ నగర్లో పలు భవనాల ప్లాన్ లను పరిశీలించారు. ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసుకున్న భవన కొలతలను తనిఖీ చేశారు. రాజమహేంద్రవరంలో నిర్మిస్తున్న భవనాలు వాటి అనుమతి పొందిన ప్లాన్లకు అనుగుణంగా నిర్మిస్తేనే ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ ఇవ్వడం జరుగుతుందని కమిషనర్ తెలిపారు. ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ పొందిన తర్వాతే ఆయా భవనాల్లోకి అడుగుపెట్టాలని యజమానులకు సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల మేరకు నగరంలో బహుళ అంతస్తు భవనాలు నిర్మాణాలు జరగాలని, ఏవైనా అనధికార నిర్మాణాలు లేదా భవన మార్పులు అనుమతులు లేకుండా చేపడితే, వాటిపై తక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నూతనంగా నిర్మాణం చేసే భవనాలు తగిన డ్రైనేజి సిస్టం, గ్రీనరీ ఏర్పాటు చేసుకొని, నిబంధనల మేరకు చేపట్టాలన్నారు. ఆయన వెంట సిటీ ప్లానర్ జి.వి.ఎస్.ఎన్.మూర్తి, ఏసీపీ కొండలరావు, ఇతర టౌన్ ప్లానింగ్ సిబ్బంది ఉన్నారు.

## చిరస్మరణీయుడు పోతుల వీరభద్రరావు : మంత్రి దుర్గేష్ నివాళి



**రాజమహేంద్రవరం, పెన్ పవర్,ఏప్రిల్ 2:** విలువలతో కూడిన రాజకీయాలు చేసి, సాహిత్య, క్రీడా , సేవా రంగాల్లో తనదైన ముద్ర వేసి, అజాతశత్రువు గా పేరొందిన మాజీ మున్సిపల్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే పోతుల వీరభద్రరావు చిరస్మరణీయుడని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ తదితరులు పేర్కొన్నారు. వీరభద్రరావు 27వ వర్ధంత్యుత్సవం స్థానిక శ్రీ వీరేశలింగం పురమందిరం (టౌన్ హాలు) లో జరిగింది. మంత్రి దుర్గేష్ ముఖ్య అతిథిగా పాల్గొని స్వర్గీయ వీరభద్రరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

పోతుల వీరభద్రరావు ట్రస్ట్ కార్యదర్శి, కోశాధికారి ఆకుల వీర్రాజు సారథ్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ట్రస్ట్ అధ్యక్షులు డా బివిఎస్ మూర్తి అధ్యక్షత వహించగా సభను యాక్షన్ సంస్థ కో ఆర్డినేటర్ మేడా గురుదత్త ప్రసాద్ ప్రారంభించారు. టౌన్ హాలు ట్రస్ట్ బోర్డు అధ్యక్షులు, మద్దూరి శివ సుబ్బారావు,మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశ రావు, రాష్ట్ర టిడిపి కార్యనిర్వహణ కార్యదర్శి యర్రా వేణుగోపాలరాయుడు, వైసిపి నాయకురాలు జక్కంపూడి విజయలక్ష్మి, జగన్నాథం వెంకటరెడ్డి, రెడ్డి రాజు, బాక్స్ ప్రసాద్, తోట సుబ్బారావు, అయ్యల గోపి, పివిఎస్ కృష్ణారావు, సుంకర నాగేంద్ర కిషోర్, డి నీలకంఠరావు, బెజవాడ రంగారావు, తదితరులు పోతుల వీరభద్రరావు సేవలను కొనియాడారు. ఈసందర్బంగా పాత్రికేయుడు, రచయిత భమిడిపల్లి వీర రాఘవరావు, సేవారంగంలో పిచ్చుక వెంకట రాంబాబు, క్రీడారంగంలో శీర గంగాధరరావులను పురస్కారాలతో మంత్రి దుర్గేష్ తదితరులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాకా కార్యదర్శి జివి రమణ, బెజవాడ రాజ్ కుమార్, మంచాల బాబ్జి, వివి సుబ్రహ్మణ్యం, విటివి సుబ్బారావు, రుక్మగద రావు, డిహెచ్ పి శాస్త్రి, ముంగండి సూర్యనారాయణ, పలువురు ట్రస్ట్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## భీమ్ దీక్షతో అంబేద్కర్ ఆశయాలకు సంకల్పం

### బొమ్మూరు అంబేద్కర్ యూత్ అధ్యక్షులు రాము



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, ఏప్రిల్ 2:** సామాజిక న్యాయం, సమానత్వం, రాజ్యాంగ విలువల పరిరక్షణ లక్ష్యంగా భీమ్ దీక్ష కార్యక్రమాన్ని రాజమహేంద్రవరం రూరల్ మండలం బొమ్మూరు గ్రామంలో ఘనంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన అంబేద్కర్ యూత్ అధ్యక్షులు వడ్లమూరి రాము అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి భీమ్ దీక్ష చేపట్టారు. అనంతరం అంబేద్కర్ ఆశయాలను కాపాడుతూ సమాజంలో సమానత్వం నెలకొల్పేందుకు కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు.

ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ, అంబేద్కర్ చూపిన మార్గం సమాజ అభివృద్ధికి దారి చూపుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ విద్యను అభ్యసించి, హక్కుల కోసం చట్టబద్ధంగా పోరాడాలని పిలుపునిచ్చారు. సమాజంలో అసమానతలను తొలగించడానికి యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ ఆశయాల సాధన కోసం ఐక్యంగా ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ ప్రెసిడెంట్ దండాబత్తిన విజయ కుమార్, జనరల్ సెక్రెటరీ రాబర్ట్ విష్ణు, బందిల మని, కోడూరి సురేష్, సకల సతీష్, సకల మారి, కుడ్రపు రవి కుమార్, స్థానిక నాయకులు, యువజన సంఘాల ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రోజూ నడకను అలవాటు చేసుకోవడం ద్వారా గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు

### పి ఎమ్ పి మండల శాఖ అధ్యక్షులు పి చిన్ని.






**గోకవరం పెన్ పవర్ ఏప్రియల్ 02:--** ప్రతిరోజు నడవడం వల్ల గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని ప్రైవేట్ మెడికల్ ప్రాక్టీషనర్ గోకవరం మండలశాఖ అధ్యక్షులు మరియు జిల్లాకోశాధికారి పి చిన్ని అన్నారు. నేషనల్ వాకింగ్ డే సందర్భంగా కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (ది పిఎంపి అసోసియేషన్) గోకవరం మండలం ఆధ్వర్యంలో బుధవారం గోకవరం లో మోర్నింగ్ వాక్ ప్రోగ్రాం నిర్వహించారు.ఈ ప్రోగ్రామ్ లో రహదారి పై వెళ్ళే పాదచారులకు నడకపై అవగాహన కల్పిస్తూ ప్రతి రోజూ నడకను అలవాటు చేసుకోవడం ద్వారా గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని,మధుమేహం, క్యాన్సర్ వంటి జబ్బులను నివారించవచ్చని,దీని ద్వారా మానసిక ఒత్తిడి తగ్గి మెదడు చురుగ్గా పనిచేస్తుందని కనుక ప్రతి ఒక్కరూ రోజూ 30–60 నిమిషాలు నడక సాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు, జిల్లా కోశాధికారి పి చిన్ని,మండల కార్యదర్శి ఎస్. సూరిబాబు,కోశాధికారి జి.లాజర్, వైస్ ప్రెసిడెంట్స్ ఎమ్. నాగేశ్వరావు, జి నాని, సహాయ కార్యదర్శిలు జి. వెంకటేష్,జె మూర్తి,ఐ నాగేశ్వరావు, గోకవరం మండల అసోసియేషన్ సభ్యులు టి.ఆంజనేయులు,జె శర్మ,కె జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## ఐదేళ్ల సేవలకు ముగింపు - మోడేకుర్రు సర్పంచ్ రామలక్ష్మికి ఘన సత్కారం





**కొత్తపేట, పెన్ పవర్, ఏప్రిల్2;**డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం మోడేకుర్రు గ్రామంలో సర్పంచ్ కుడుపూడి రామలక్ష్మి ఐదేళ్ల పదవీకాలం పూర్తయిన సందర్భంగా అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు,నాయకులు, ప్రజా ప్రతినిధులు,అధికారులు కలిసి ఆమెను ఘనంగా సత్కరించారు.రామలక్ష్మి మాట్లాడుతూ గ్రామ సచివాలయ వ్యవస్థతో పాలన ప్రజలకు చేరువైందని పేర్కొన్నారు. వీధి దీపాలు, డ్రైనేజ్, పారిశుధ్యం, త్రాగునీరు, రహదారులు, సీసీ రోడ్లు వంటి మౌలిక సదుపాయాలు మెరుగుపడ్డాయని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకు చేరేలా సచివాలయ సిబ్బంది కీలకంగా పనిచేశారని అన్నారు.

తన విజయంలో గ్రామ ప్రజల విశ్వాసం, కార్యకర్తల సహకారం, అధికారుల సమన్వయం ప్రధానమని పేర్కొన్నారు. ప్రజలకు సేవ చేసే అవకాశం కలగడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కుడిపూడి వెంకటేశ్వరరావు ప్రస్తుత సర్పంచులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, మాజీ ఎంపీటీసీలు, పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు, స్థానిక నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అమరావతి ఊపిరి పీల్చుకో... చట్టబద్ధత వచ్చింది




**కాట్రేనికోన పెన్ పవర్ ఏప్రిల్ 2** కాట్రేనికోన మండలం కందికుప్ప లో గురువారం అమరావతి కేక్ కటింగ్ చేసి కూటమి నాయకులు ఆనందాన్ని పంచుకున్నారు. లోక్సభలో బిల్లు పాస్ అవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. వైసీపీ ఎన్ని కుతంత్రాలు పన్నినప్పటికీ అమరావతి అభివృద్ధిని ఆపలేరని అందుకు ఈ చట్టబద్ధతే నిదర్శనం అని కాట్రేనికోన డిసి అధ్యక్షుడు ఆకాశం శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోనూకల మూర్తి, మోకా బాల ప్రసాద్, విత్తనాల జై భార్గవ్, నూకల దుర్గ బాబు,బల్ల కుమార్ ఆకాశం చంటిబాబు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ ప్రత్యేక అధికారులుగా మండల స్థాయి అధికారులు నియామకం.

**-కిర్లంపూడి, పెన్ పవర్ ఏప్రియల్ 02:** గ్రామపంచాయతీల సర్పంచుల పదవీకాలం గురువారంతో ముగియడంతో పంచాయతీ ప్రత్యేక అధికారులుగా మండల స్థాయి అధికారులను గురువారం సాయంత్రం నియామక ఉత్తర్వులు ఇచ్చారు.దీంతో జగపతినగరం, బూరుగుపూడి, ముక్కొల్లు రామకృష్ణపురం పంచాయతీలకు ప్రత్యేక అధికారిగా ఎంపిడిఓ బావిశెట్టి హరికృష్ణ,సోమవారం ఎన్ ఎం కె జి ప్రసాద్, తామరాడ శృంగారయునిపాలెం డిప్యూటీ ఎంపిడిఓ, ఎన్ సత్యప్రసాద్,గోనేడ, వేలంక, ఎస్ వి సుబ్బారావు, వీరవరం, గెద్దనాపల్లి, కృష్ణవరం గ్రామాలకు తహసీల్దార్, కె సాయి కిరణ్, పాలెం, సోమరాయణంపేట ఎం ఇ ఓ, టి జోషప్, ఎస్ తిమ్మాపురం,సింహాద్రిపురం, మక్కా చిన్నారావు, భూపాలపట్నం పశువైద్యాధికారి వెన్నా వినోద్, రామచంద్రాపురం, రాజుపాలెం గ్రామాలకు మండల వ్యవసాయ శాఖ అధికారిణి నాగం సుధామాధురి ఆయా గ్రామాల ప్రత్యేక అధికారులుగా నియమితులయ్యారు

## తిరుమల తిరుపతి దేవస్థానం పవిత్రతను దిగజార్చుచున్న చైర్మన్ బిఆర్ నాయుడు.

**ప్రత్తిపాడునియోజకవర్గం వైసీపీ ఇంచార్జ్ ముద్రగడ గిరిబాబు.**



**కిర్లంపూడి/ప్రత్తిపాడు, పెన్ పవర్ ఏప్రిల్ 02 :** పరమ పవిత్రమైన తిరుమల తిరుపతి దేవస్థానం ఛైర్మన్‌గా ఉన్న బి.ఆర్. నాయుడు అనైతిక కార్యకలాపాలు, ఆయన ఉపయోగిస్తున్న భాష తిరుమల పవిత్రతను రోజురోజుకీ దిగజార్చుతున్నాయని,ఈ అంశంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎటువంటి చర్యలు తీసుకోకపోగా, ఏమి లేనట్లుగా వ్యవహరిస్తూ తిరుమలలో కార్యక్రమాలు నిర్వహించడం తీవ్ర ఆందోళన కలిగిస్తోందని ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ముద్రగడ గిరిబాబు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి భక్తుల మనోభావాలు దెబ్బతింటున్నప్పటికీ ప్రభుత్వంలో చలనం కనిపించడం లేదని ముద్రగడ గిరిబాబు అన్నారు.పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు తిరుమల పవిత్రతను కాపాడే దిశగా, బి.ఆర్. నాయుడుని ఛైర్మన్ పదవి నుండి తొలగించాలని డిమాండ్ చేస్తూ, ఏప్రిల్ 4వ తేదీ (శనివారం) ఉశ్రీశ్రీ 10:00 గంటలకు ప్రత్తిపాడు నియోజకవర్గ పరిధిలో ఉత్తర కంచి లో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు పార్టీశ్రేణులు, పెద్ద సంఖ్యలో మహిళాలు పాల్గొనాలని ముద్రగడ గిరిబాబు పిలుపునిచ్చారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at Flat No F2, Nihar towers, Srinagar, kakinada, kakinada District-533003
Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2017/73154 , editorpenpower@gmail.com